నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 27, ఫిబ్రవరి 2026 16 పేజీలు

## అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



2లో




# క్రిమినల్ కేసులతో కుదేలైన దందా

## ఏడుగురు రైస్ మిల్లర్లపై కేసు నమోదు

*అక్రమార్కుల బాగోతలపై ఉతికి ఆరేసిన.. వార్త ప్రత్యేక కథనాలు*

*ఎట్టకేలకు రంగంలోకి దిగిన పౌర సరఫరా శాఖ*

*అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు*

*మింగిన నిధులను కక్కిస్తున్న అధికార యంత్రాంగం*

*తవ్విన కొద్దిగా వెలుగులోకి వస్తున్న అక్రమాలు*

*ఈడి ఒకవైపు.. విజిలెన్స్ బృందాలు మరోవైపు తనిఖీలు ముమ్మరం*

*ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉక్కిరిబిక్కిరికి గురవుతున్న రైస్ మిల్లర్లు*

2లో

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: ప్రభుత్వ ఎగుమతి చేయాల్సిన ధాన్యాన్ని అక్రమం గా మళ్లించి కోట్ల రూపాయల దందాకు పాల్పడిన రైస్ మిల్లర్ల బాగోతం ఎట్టకేలకు బట్టబయలైంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సంవత్సరాలుగా సాగుతున్న ఈ భారీ ధాన్యం అక్రమాలపై ఇటీవల వార్త దినపత్రికలో వరుస ప్రత్యేక కథనాలతో ఉతికి ఆరేసింది. ఆలస్యంగా మేల్కొన్న పౌర సరఫరా శాఖ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా రంగంలోకి దిగాయి. తనిఖీలు ప్రారంభించగానే ఒక్కొక్కటిగా భారీ అవకతవకలు వెలుగులోకి రావడంతో జిల్లాలో సంచలనం నెలకొంది. ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ కోసం రైస్ మిల్లర్లకు అప్పగిస్తుంది.

## డాక్టర్లు మానవత్వంతో పని చేయాలి...




2లో

*పేదలకు వైద్య సేవలు అందించాలి*

*నల్గొండ మెడికల్ కళాశాలను రాష్ట్రంలోని ఉత్తమమైన కళాశాలగా తీర్చిదిద్దుతాం*

*రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి*

నల్లగొండ,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: డాక్టర్లు మానవతా దృక్పథంతో పేదలకు వైద్య సేవలందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో "అద్వితీ 2026" పేరున నిర్వహించిన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా వైద్య వృత్తి పవిత్రమైనదని అన్నారు. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల అన్ని ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేయబడిందని, వైద్య కళాశాలలో చదివే విద్యార్థులు సబ్జెక్టులతో పాటు, మానవత్వాన్ని కూడా నేర్చుకోవాలని, తెల్ల కోటు బాధ్యతకు "సింబల్ "అని అన్నారు.

## గరుడ వాహనంపై విష్ణుమూర్తిగా

# స్వామి తిరువీధులలో విహారం



16లో

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త ):**
యాదగిరిగుట్ట నరసింహ స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామి అమ్మవాలను విష్ణుమూర్తి అలంకారంగా అలంకరించి గరుడవాహనంపై అదే స్థింపజేసి ఆలయ తిరువీధులలో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవాలను ఉదయం ఆలయ అర్చకులు వేద పండితులు రుత్వికులు చదివిన పంచ సూక్తులు పంచ ఉపనిషత్తులతో స్వామి అమ్మ వాళ్లకు అభిషేకం భావించి పట్టు వస్త్రాలను ధరింప జేసిన అనంతరం స్వామి అమ్మవాళ్లను వివిధ రకాల పుష్పమాలికలతో శోభాయ మానంగా అలంకారం చేశారు.

# క్రిమినల్ కేసులతో కుదేలైన దందా

ఏడుగురు రైస్ మిల్లర్లపై కేసు నమోదు

అక్రమార్కుల బాగోతాలపై ఉతికి ఆరేసిన

వార్త ప్రత్యేక కథనాలు

ఎట్టకేలకు రంగంలోకి దిగిన పౌర సరఫరా శాఖ

అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు

మింగిన నిధులను కక్కిస్తున్న అధికార యంత్రాంగం

తవ్విన కొద్దిగా వెలుగులోకి వస్తున్న అక్రమాలు

ఈడి ఒకవైపు.. విజిలెన్స్ బృందాలు మరోవైపు తనిఖీలు ముమ్మరం

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉక్కిరిబిక్కిరికి గురవుతున్న రైస్ మిల్లర్లు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** ప్రభుత్వ ఎగుమతి చేయాల్సిన ధాన్యాన్ని అక్రమంగా మళ్లించి కోట్ల రూపాయల దందాకు పాల్పడిన రైస్ మిల్లర్ల బాగోతం ఎట్టకేలకు బట్టబయలైంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సంవత్సరాలుగా సాగుతున్న ఈ భారీ ధాన్యం అక్రమాలపై ఇటీవల వార్త దినపత్రికలో వరుస ప్రత్యేక కథనాలతో ఉతికి ఆరేసింది. ఆలస్యంగా మేల్కొన్న పౌర సరఫరా శాఖ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా రంగంలోకి దిగాయి. తనిఖీలు ప్రారంభించగానే ఒక్కొక్కటిగా భారీ అవకతవకలు వెలుగులోకి రావడంతో జిల్లాలో సంచలనం నెలకొంది. ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ కోసం రైస్ మిల్లర్లకు అప్పగిస్తుంది. ఈ ధాన్యాన్ని బియ్యంగా మార్చి తిరిగి ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుంది. కానీ కొందరు మిల్లర్లు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ధాన్యాన్ని ప్రైవేట్ మార్కెట్‌కు మళ్లించి భారీగా లాభాలు పొందినట్లు అధికారుల విచారణలో తేలింది. ప్రభుత్వం 2022 23 రబీ సీజన్ లో ప్రభుత్వం రైతుల వద్ద నుంచి ఖరీదు చేసి మిల్లుల వద్ద దిగుమతి చేసిన ధాన్యానికి గత ప్రభుత్వం వేలం వేసింది. వేలం వేసిన ధాన్యం సంబంధించిన బియ్యాన్ని ప్రభుత్వానికి తిరిగి ఎగుమతి చేయడంలో నిర్లక్ష్యం చూపడమే కాకుండా కొంతమంది రైస్ మిల్లులు దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని దొడ్డి దారిన ప్రైవేటు మార్కెట్లకు దారి మళ్లించి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని గండి కొట్టిన సంఘటనపై పరిశోధనాత్మకమైన వరుస కథనాలతో అనేక అక్రమాలను వెలుగులోకి తెచ్చింది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని నల్గొండ జిల్లాలో 130 రైస్ మిల్లులకు ప్రభుత్వం ఎగుమతి చేసిన సుమారుగా 3,04, 833 మెట్రిక్ టన్నుల ధాన్యానికి వేలం వేయగా అందులో 339 ఆర్వోల ద్వారా సుమారుగా 1,92,653 టన్నుల ధాన్యాన్ని ఎగుమతి చేయగా మరో 1,21,180 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన ధాన్యాన్ని ఎగుమతి చేయకుండా ఏకంగా మిల్లుల్లో ధాన్యం బస్తాలు లేకుండా దొడ్డి దారిన బ్లాక్ మార్కెట్లకు తరలించారన్న ఆరోపణలు వెలువత్తాయి. అదే సూర్యాపేట జిల్లాలో 69 మిల్లులకు ప్రభుత్వం రైతుల వద్ద నుంచి ఖరీదు చేసిన ధాన్యాన్ని సుమారుగా 2,98,259 ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి ఎగుమతి చేసింది. ఇందుకు సంబంధించిన ధాన్యంలో 173 ఆర్వోల ద్వారా కేవలం 5,98,447 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన ధాన్యాన్ని మాత్రమే ఎగుమతి చేసి మిగిలిన 2,38,411 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లుల నుంచి మాయం చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని ఏకంగా ఆ శాఖ ఉన్నతా అధికారులకు ఫిర్యాదులు వెళ్లిన సంఘటనలు సైతం లేకపోలేదు. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 40 మిల్లులకు ప్రభుత్వం రైతుల వద్ద 1,86,181 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేసి కొనుగోలు కేంద్రాల నుంచి ఎగుమతి చేసింది. ఇందుకు సంబంధించిన ధాన్యంలో 262ఆర్వోల ద్వారా 1,53,867 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన ధాన్యాన్నిఎగుమతి చేశారు.మరో 32,314 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన ధాన్యాన్ని ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సి ఉంది. వందల కోట్ల రూపాయల విలువ వేసి ధాన్యాన్ని వేలం వేసిన ఏజెన్సీలకు ఎగుమతి చేయవలసిన కొంతమంది మిల్లర్లు దొడ్డి దారిన ధాన్యాన్ని దారి మళ్లించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. ఈ విషయము సంబంధిత శాఖ అధికారులకు తెలిసిన అక్రమార్కులపై కూడా జల్పించడానికి ఉన్న ఆంతర్యం ఏమిటని పరిశోధనాత్మకంగా పూర్తి వివరాలతో వార్తా కథనాలతో ఇటీవల వెలుగులోకి తెచ్చిన వాస్తవాలను పట్ల అధికార యంత్రాంగం తో పాటు అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిన పని అయింది. కొంతమంది రైస్ మిల్లర్లు ఎక్కడ అధికారుల తనిఖీల్లో దొరికిపోతామనే భయంతో వేలంలో పాట పాడిన ఏజెన్సీలు ప్రభుత్వాన్ని చెల్లించిన డబ్బులను ఏజెన్సీలకు ధాన్యాన్ని ఎగుమతి చేసినట్లు బిల్లుల రూపకంగా భద్రపరచుకున్నర న్న ఆరోపణలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట ,నల్గొండ జిల్లాలో బలమైన ఆరోపణ వినిపిస్తున్నాయి.

## రికార్డుల్లో మాయాజాలం..

అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో మిల్లర్ల వద్ద ఉన్న స్టాక్ వివరాలు, ప్రభుత్వ రికార్డులతో సరిపోకపోవడం గమనించారు. ఇవ్వాల్సిన ధాన్యాన్ని ఎగుమతి చేయకుండా ధాన్యం బస్తాలను దారి మళ్ళించడం, తప్పుడు లెక్కలు చూపించడం, నకిలీ రికార్డులు సృష్టించడం వంటి తీవ్రమైన అక్రమాలు బయటపడ్డాయి. కొన్ని మిల్లులు ప్రభుత్వ ధాన్యాన్ని పూర్తిగా మాయం చేసి, రికార్డుల్లో మాత్రం సరఫరా చేసినట్లు చూపించినట్లు సమాచారం.

## కోట్లలో ప్రభుత్వ నష్టం, కేసుల నమోదు...

ఈ అక్రమాల కారణంగా ప్రభుత్వానికి కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే పలువురు మిల్లర్ల నుంచి నష్టపరిహారం వసూలు చేసే ప్రక్రియ ప్రారంభమైంది. కొన్ని మిల్లర్ల లైసెన్సులను సస్పెండ్ చేయడానికి కూడా చర్యలు చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం.

## ఈడి, విజిలెన్స్ రంగప్రవేశంతో పెరిగిన ఒత్తిడి...

ఇటీవల సూర్యాపేట, నల్గొండ జిల్లాలో ధాన్యం మళ్లింపు వ్యవహారం తీవ్రత దృష్ట్యా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు రంగంలోకి దిగాయి. బ్యాంకు లావాదేవీలు, నిల్వలు, ఆర్థిక వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన ఆస్తులపై కూడా దృష్టి సారించినట్లు సమాచారం. ఈ దర్యాప్తుతో మరింత పెద్ద స్థాయిలో అక్రమాలు బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## రికవరీ కొరడా.. అక్రమార్కులపై ఉక్కుపాదం..

ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని తిరిగి వసూలు చేయడానికి అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. అక్రమాలకు పాల్పడిన మిల్లర్ల నుంచి నిధులను రికవరీ చేయడం, డిపాజిట్లను స్వాధీనం చేసుకోవడం, లైసెన్సులను రద్దు చేయడం వంటి చర్యలు కొనసాగుతున్నాయి.

## రైస్ మిల్లర్లలో భయం..భయం..

విజిలెన్స్, సివిల్ సప్లయ్స్ దాడులతో జిల్లాలోని రైస్ మిల్లర్లలో భయాందోళన నెలకొంది. ఎప్పుడు తనిఖీలు జరుగుతాయోనన్న భయంతో పలువురు మిల్లర్లు అప్రమత్తమయ్యారు. కొందరు అధికారులు ముందు హాజరై వివరణలు ఇస్తున్నట్లు సమాచారం. భారీ ధాన్యం స్కాం ప్రస్తుతం బయటపడిన అక్రమాలు ఈ దందాలో ఒక భాగమేనని అధికారులు భావిస్తున్నారు. పూర్తి స్థాయి విచారణ కొనసాగుతుండగా, మరికొంతమంది మిల్లర్లు, మధ్యవర్తుల పాత్ర కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అక్రమార్కులకు ఇక ఉపశమనం లేదు. ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా మళ్లించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. మిల్లులకు ఎగుమతి చేసిన ధాన్యాన్ని దుర్వినియోగం చేసిన వారిని చట్టం ముందు నిలబెడతామని విజిలెన్స్, ఈడి అధికారులతో పాటు పౌర సరఫరాల అధికారులు హెచ్చరించారు.




# అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో ప్రతి పేదవానికి ఉండేందుకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇచ్చే లక్ష్యంగా ముందుకె ళ్తున్నానని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసర ఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఫణిగిరి రామ స్వామి గట్టు వద్ద నిర్మిస్తు న్న 2,160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి పరిశీలన చేసి అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పేదలకు సొంతగూడు కల్పించడం కోసం 2,160 ఇండ్లను ఒకే చోట నిర్మాణం చేసి మార్చి నెలలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీలకతీ తంగా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేసి పేదలకు అందిస్తామన్నా రు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి రూ 22,500 కోట్ల బడ్జెట్ కేటాయించి వాటి నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. అందులో భాగంగా రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల ప్లాట్ల పెండింగ్ పనులను పూర్తిస్థాయిలో వేగవంతం చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని వచ్చే నెలలో పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా నా నియోజకవర్గ నిరుపేదలు , వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లు కార్మికులు కూలీ లకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 110 ఎకరాల దేవాలయ భూ ములను మార్కెట్ ధరకు కొనుగోలు చేసి పను లు ప్రారంభించామని అన్నారు రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో అధి కారంలోకి వచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి పురోగతి తీసుకోకుండా ఈ పనులను మూలన పడేసింది అన్నారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు వేగవంతం చేసి పూర్తి నాణ్యతతో ఒక సింగిల్ బెడ్ రూమ్ ప్లాట్ కు రూ. 6 లక్షలు ఖర్చు చేసి నిర్మిస్తున్నామన్నారు. ఇక్కడ నివసించే వారి కోసం రూ.75 కోట్లతో అంతర్గత రోడ్లు, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కొరకై ప్రభుత్వం తో ప్రత్యేకంగా మంజూరు చేయిం చడం జరిగిందన్నా రు. మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మొదటి విడతలో హుజూర్నగర్ పట్టణ వాసులకు ఇండ్లు లేని నిరుపేదలు 1000 మంది లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. రెండవ విడతలో హుజూర్ నగర్ నియోజకవర్గంలోని గ్రామాల పేదలకు ఇండ్లు కేటాయిస్తామన్నారు. అర్హుల ఎంపికలో ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, తహసిల్దార్లు పారదర్శకంగా ఎంపిక చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్పీ కే నరసింహ, మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక దేశ్ ముఖ్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, అగ్రికల్చర్ పిడి నాగయ్య, ఆర్డిఓ వీ శ్రీనివాసులు,ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# డాక్టర్లు మానవత్వంతో పని చేయాలి...

పేదలకు వైద్య సేవలు అందించాలి.

నల్గొండ మెడికల్ కళాశాలను రాష్ట్రంలోని ఉత్తమమైన కళాశాలగా తీర్చిదిద్దుతాం : రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** డాక్టర్లు మానవతా దృక్పథంతో పేదలకు వైద్య సేవలందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో“అద్వితీ 2026” పేరున నిర్వహించిన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా వైద్య వృత్తి పవిత్రమైనదని అన్నారు . నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల అన్ని ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేయబడిందని, వైద్య కళాశాలలో చదివే విద్యార్థులు సబ్జెక్టులతో పాటు, మానవత్వాన్ని కూడా నేర్చుకోవాలని, తెల్ల కోటు బాధ్యతకు “సింబల్ ”అని అన్నారు. కళాశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తీర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని , వైద్య కళాశాల విద్యార్థుల కోసం రెండు ఏసీ బస్సులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. నెలలోపు వీటిని మంజూరు చేస్తామన్నారు. ఇటీవలే ఏఐజి ఆసుపత్రి డాక్టర్ నాగేశ్వరరెడ్డిని ప్రభుత్వ వైద్య కళాశాలకు తీసుకురావడం జరిగిందని, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో చదివిన పి జి విద్యార్థులను పరిశోధన నిమిత్తం తన ఆసుపత్రిలో ప్రతి సంవత్సరం 45 మంది చొప్పున తీసుకునేందుకు అంగీకరించారని, ఇందుకు సంబంధించిన ఎం ఓ యు ను త్వరలోనే కుదుర్చుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. నల్గొండ పట్టణంలో వైద్య విద్యనే కాకుండా, చదువుకోసం ప్రతి పేద విద్యార్థికి సహకారం అందిస్తామని, ఇందుకు తమను సంప్రదించాలని, విద్యాభివృద్ధిలో భాగంగా బొట్టు గూడా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను, అలాగే ప్రతిక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని , పట్టణంలోని మరికొన్ని పాఠశాలలను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దుతామని, 900 కోట్ల రూపాయలతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, రాబోయే రోజుల్లో నల్గొండను స్మార్ట్ సిటీగా, మోడల్ సిటీగా చేస్తామని తెలిపారు.




నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాబోయే డాక్టర్లు గ్రామాలలో పేద ప్రజలకు సేవలు అందించాలని కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ వత్తి పవిత్రమైందని, రోగులను చిరునవ్వుతో పలకరించి వారికి వైద్యం చేయాలని సూచించారు. డిప్యూటీ మేయర్ అమీర్ అశ్రఫ్ అలీ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,డాక్టర్లు ఆయా వైద్య విభాగాల అధిపతులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మేయర్లు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

# ప్రేమ పెళ్లి చావు వరకు వచ్చే...

## ప్రేమ పెళ్లి చేసుకున్నందుకు యువకునుపై కత్తి దాడి....

## భార్యల మాట్లాడి మరి రప్పించుకొని మరి దాడి...





**బొమ్మల రామారం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** ప్రేమ పెళ్లి చావు అంచుల వరకు తీసుకొచ్చిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని రామలింగపల్లి గ్రామంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడ్ మెట్ కి చెందిన సాటల అజయ్ కుమార్, బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామానికి చెందిన మహిళ తో మూడు రోజుల కిందట వివాహం చేసుకున్నాడు చేసుకొని మూడు రోజులు సంసారం చేసిన అనంతరం ఆమె బంధువులు సర్దిచెప్పి ఆమెను తేదీ 24.02.2026 రోజున రాత్రి ఇంటికి రామలింగంపల్లి గ్రామానికి తీసుకొని వచ్చారు. ఆ తరువాత ఆమె బంధువులు మరియు వారి కొంత మంది స్నేహితులు అయిన 1. గ్యార దయాకర్ , 2. కట్ట నర్సింగరావు, 3. రంగాపురం మహేందర్, 4. ఉబ్బుపెల్లి వేణు 5. కొమ్ము సాయి కిరణ్ అలియాస్ చంటి, 6. కొమ్ము శివ కుమార్ అలియాస్ మున్నా, 7గుండు కిషోర్ అలియాస్ చేప, 8 కొమ్ము నర్సింగరావు, మరియు ఒక బాల నేరస్థుడు కలిసి అజయ్ కుమార్ ను ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో కుట్ర పన్ని గ్రూపుగా ఏర్పడి అజయ్ కుమార్ ను రామలింగంపల్లికి రావాలని అతని భార్య వాయిస్ లాగా మాట్లాడి పిలిచి రామలింగేశ్వర ఫంక్షన్ వద్దకు ఉదయం నాలుగు గంటలకు రాగానే కళ్ళల్లో కారం చల్లి చాకుతో ఛాతీమీద, మొహంమీద, వీపు, పక్కటెముకల మీద, చేతులమీద పొడవడంతో అతనికి తీవ్రగాయాలు రక్త స్రావం అయినది . అతని పక్కనే ఉన్న పొలంలో చనిపోయాడు అనుకొని పడేయడంతో అతడే తన ఫోన్తో అంబులెన్స్ కి ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేసి అతడు అంబులెన్స్ లో అంబులెన్స్ సిబ్బంది గాంధీ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళి చేర్పించినారు. నేరస్థులపైన బొమ్మలరామారం పోలీస్ స్టేషన్ అత్యాయత్నం జరిగిన బంధువులు ఫిర్యాదు చేయడంతో ఎస్సై బుగ్గ శ్రీశైలం హత్యాయత్నం కేసు నమోదు చేసి 8 మందిని రిమాండ్ కు తరలించడమైనది. క్రైమ్ నెంబర్ 47/2026 అందరు సెక్షన్ 62,109,191 రెడ్ విత్ 190 బి ఎన్ ఎస్ కేసు నమోదు చేసుకొని రిమాండ్ పంపామని ఎస్ఐ తెలిపారు....




# వీధి కుక్కల దాడిలో 13 గొర్రెల మృతి

## లక్ష రూపాయల నష్టం

## ప్రభుత్వ సహాయం కోరుతున్న బాధిత రైతు



**ఆత్మకూర్ ఎం, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):** ఆత్మకూర్ ఎం మండలం లోని కొరటికల్ గ్రామ పంచాయతీ పరిధిలోని మధిర రేగులకుంట గ్రామంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కొమర వెంకన్నకు చెందిన 13 గొర్రెలు వీధి కుక్కల దాడిలో మృతి చెందాయి. బాధితుడు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం, తన గొర్రెల మంద గ్రామ పరిసరాల్లో ఉండగా రాత్రి సమయంలో వీధి కుక్కలు దాడి చేసి గొర్రెలను తీవ్రంగా గాయపరిచాయి. ఈ ఘటనలో మొత్తం 13 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, మరికొన్ని గొర్రెలు గాయపడినట్లు సమాచారం. ఈ ఘటనతో వెంకన్నకు సుమారు రూ.1 లక్ష వరకు ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ఆయన తెలిపారు. గొర్రెల పెంపకం ద్వారానే జీవనోపాధి పొందుతున్న తనలాంటి పేద రైతులకు ఇలాంటి ఘటనలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని, ప్రజలు మరియు పశువులకు ప్రమాదకరంగా మారుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ ఘటనలో జరిగిన నష్టాన్ని పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించాలని బాధితుడు వెంకన్న విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలి మృతి



**చిట్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం కు చెందిన రుద్రవరం పిచ్చమ్మ ఈ నెల 22 న చిట్యాల నుండి తెలిసిన వారి బైక్‌పై శివనేని గూడెంకు వెళుతుండగా మార్గమధ్యంలో ఎదురుగా వచ్చిన మరో బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై నుండి కిందపడిపోయిన పిచ్చమ్మ తీవ్రంగా గాయపడ్డారు. గాయాల తీవ్రతను గమనించిన స్థానికులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రి హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతూ గురువారం ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి భర్తతో పాటు ఇద్దరు కుమార్తెలున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ప్రమాదంపై మృతురాలి కుటుంబ సభ్యులు చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు సంస్కృతి పరిరక్షణకు దోహదం

## - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వామివారిని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు వేదపండితులు శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. అనంతరం స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శాలువాలు కప్పి వేదాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొని ప్రశాంతంగా జీవించాలని సూచించారు. తిరుమలనాథ స్వామి ఆశీస్సులతో ప్రజలు పాడిపంటలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. దేవాలయాల అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఒర్సు రాజ్ కుమార్, సర్పంచ్ కాటం వెంకటేశం, చిట్యాల మున్సిపల్ చైర్పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మిసైదులు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్ర వినోదమోహన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఆవుల సునీతయాదయ్య, ఆవుల సుందరయ్య, నాగంపల్లి శ్యాంసుందర్, దేవస్థానం కమిటీ డైరెక్టర్లు ఏర్పుల యాదమ్మ, నరసింహ, చలమల మసూద్ రెడ్డి, జిల్లా నరసింహ, ఉప సర్పంచ్ ఒర్సు సైదులు, వార్డు సభ్యులు కురు యాదయ్య, అరగంటి పూజ నరేష్, సాగర్ల నవ్యశ్రీ నాగరాజు, మద్రి హరీష్ రెడ్డి, తెల్జూరి నరసింహ, జిల్లా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వహణ

## 98.14 హాజరు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26** ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ ఐపిఈ మార్చ్ 2026 పరీక్షలలో భాగంగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు మండలంలోని రెండు పరీక్షా కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి కట్టంగూర్ టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ బాలికల జూనియర్ కళాశాలలో పరీక్షలను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య నిర్వహిస్తున్నారు. గురువారం నిర్వహించిన తెలుగు,హిందీ,ఉర్దూ,అరబిక్, సంస్కృతం,జనరల్ ఫౌండేషన్ కోర్స్ పేపర్ కు 98.14 విద్యార్థులు హాజరై పరీక్షను రాశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 268 మందికి గాను 264మంది విద్యార్థులు, టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాలలో 275 మందికి 270 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్షలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ముగిశాయని, నార్కెట్పల్లి ఎస్సై పి. విష్ణుమూర్తి, పర్యవేక్షణలో ప్రశాంతంగా నిర్వహించామని ఆయా కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్లు తెలిపారు.

# కాలనీవాసుల దాహార్తిని తీర్చిన సర్పంచ్

## - హర్షం వ్యక్తం చేసిన ప్రజలు



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫ్రబ్రవరి 26** నార్కట్‌పల్లి గ్రామంలోని 4వ వార్డులో దీర్ఘకాలంగా కొనసాగుతున్న త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ జెర్రి పోతుల భరత్ కుమార్ ఆధ్వర్యంలో పీర్లకొట్టం మరియు రాంనగర్ కాలనీలలో నూతన సాగర్ నీటి నల్లాలను ప్రారంభించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, 4వ వార్డు సభ్యుడు ఆమన్నాగంటి ఐలయ్యతో కలిసి టెంకాయ కొట్టి నూతన నల్లాల ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. త్రాగునీటి సమస్య పరిష్కారంతో కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో 4వ వార్డు ఇంచార్జ్ మట్టపల్లి నాగరాజు, 7వ వార్డు సభ్యుడు జిల్లా మహేశ్ కుమార్, కల్లూరి నాగరాజు, గ్రామ పంచాయతీ ఈఓ సుభాన్, నాయకులు బోడ శంకర్, బాలు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# జాతీయ సమగ్రత శిబిరం ఒక స్ఫూర్తిదాయక అనుభవం

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26



మరియన్ కళాశాల కొట్టాయం కేరళ వేదికగా ఫిబ్రవరి 17 నుండి ఫిబ్రవరి 23 వరకు జరిగిన జాతీయ సమగ్రత శిబిరానికి, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల విద్యార్థి కె తరుణ్ పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి దక్షిణ భారతదేశం నుండి వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థులు హాజరై సామాజిక అంశాలు,సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పరస్పరం పంచుకున్నారు. ఈ శిబిరం ఎంతో విలువైన స్ఫూర్తిదాయకమైన అనుభవాన్ని మిగిల్చినట్టు కె తరుణ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మారం వెంకట రమణారెడ్డి కె తరుణ్ ను అభినందిస్తూ తన అనుభవాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పంచుకోవాలని సూచించారు.

## అన్ని రంగాల లో మునగాల మండలాన్ని అభివృద్ధి చేస్తా
### రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**మునగాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

మునగాల మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు, గురువారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గణపవరం గ్రామం నుంచి మునగాల వరకు పది కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన రహదారిని ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో గత రెండు సంవత్సరాలుగా తమ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా ప్రభుత్వంగా పనిచేస్తుందని అన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు అందించి, ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పేద ప్రజల ఆకలి తీర్చి వారి కడుపు నింపుతుందన్నారు, ప్రస్తుత రబీ సీజన్లో సాగర్ ఆయకట్టు కింద ప్రతి ఎకరాకు సాగు నీళ్ల అందించి రాష్ట్ర రైతాంగానికి అన్ని రకాలుగా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఆర్డీవోసూర్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరపమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి, వేనేపల్లి వీరబాబు, గణపవరం సర్పంచ్ అమరబోయిన మట్టయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది..

**. రాజేష్ కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం..**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు..**



**.. కోదాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

పోలీస్ కస్టడీలో మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, రాజేష్ మృతికి కారకులైన పోలీస్ అధికారులని వెంటనే డిస్మిస్ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తెలిపారు. గురువారం పట్టణంలోని పోలీస్ కస్టడీలో మృతి చెందిన రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. రాజేష్ తల్లితో జరిగిన విషయాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో మరియమ్మ విషయంలో తాము తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవాలని, ఈ కేసులో అధికారులుగా ఉన్న డి.ఎస్.పి, సీఐ, ఎస్ఐ లను డిస్ మిస్ చేయాలని డిమాండ్ చేశారు. రాజేష్ మృతికి సంబంధించి ప్రభుత్వం సరైన న్యాయం చేయకపోతే శాసనసభ, శాసనమండలిలో ప్రభుత్వాన్ని తమ పార్టీ పక్షాన నిలదీస్తామన్నారు. అవసరమైతే సమస్యపై న్యాయం జరిగేంత వరకు తమ పోరాటాన్ని ఢిల్లీ దాకా కొనసాగిస్తామన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు సరిపోవని, తమ పార్టీ పక్షాన ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించి రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ వెంట మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, గాదరి కిషోర్, బొల్లం మల్లయ్య యాదవ్, ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**మునగాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని రేపాల గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం అత్యంత ఘనంగా ప్రారంభం అయ్యాయి, బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు దేవాలయ కమిటీ సభ్యులు భక్తులునడిగూడెం మండలం సిరిపురం గ్రామం నుండి స్వామివారిని తీసుకువచ్చి పల్లకిలో ఊరుఅంత ఘనంగా ఊరేగింపు నిర్వహించి దేవాలయానికి తీసుకొచ్చారు, ఈ సందర్భంగా దేవాలయం నందు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా, గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పింగళి ఉపేందర్, కందిబండ సురేష్ కలిసి లక్ష్మీనరసింహస్వామి సేవకులకు టీ షర్ట్ లను ఆలయ చైర్మన్ సారిక చిన్న రామయ్య తో కలిసిఅందజేశారు. స్వామివారి సేవకులకు టీషర్ట్స్ అందజేసిన ఉపేందర్, సురేష్ ను దేవాలయ చైర్మన్ కమిటీ సభ్యులు అభినందించినారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి పది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నమని ఆలయ కమిటీ చైర్మన్ సారిక రామయ్య తెలిపారు.

## ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

**చింతపల్లి,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:**



చింతపల్లిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గోపర్ల దివ్య,కె తేజశ్రీ గురువారం ప్రకటించిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష ఫలితాల్లో ఎంపికైనట్టు పాఠశాల ప్రిన్సిపాల్ అమ్తుల్ జమాల్ ఆస్రా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 12,000 చొప్పున స్కాలర్షిప్ ఉన్నత చదువులకు వెళ్లే వరకు అందిస్తుందని తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## కర్ల లలితమ్మకు ప్రభుత్వ ఉద్యోగం.

**కోదాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

సీఎంఆర్ఎఫ్ అవినీతి అంశంలో పోలీస్ కస్టడీలో మృతి చెందిన కర్ల రాజేష్ తల్లి లలితమ్మకు గురువారం ఉద్యోగ నియామక పత్రాన్ని ఆర్డిఓ సూర్యనారాయణ ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ దయానందరాణి లు అందజేశారు. పోలీసుల చిత్రహింసలకు గురై కర్ల రాజేష్ మరణించాడని, అందు కారణమైన చిలుకూరు ఎస్ఐ ని సస్పెండ్ చేయాలని కోదాడ



పట్టణంలో ధర్మసమాజి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగతో పాటు పలు దళిత సంఘాలు టిఆర్ఎస్ ఆందోళన చేసిన విషయం తెలిసిందే. దీంతోపాటు ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రుడు గత వారం రోజుల క్రితం రాజేష్ కుటుంబాన్ని పరామర్శించి తక్షణమే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు సాంఘిక సంక్షేమ శాఖలో రాజేష్ తల్లి లలితమ్మకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నరేష్ మాదిగ, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఏపూరి రాజు, కొండపల్లి ఆంజనేయులు, రాము, కోటేష్,నాగరాజు, ప్రసాద్, శ్రీను, వెంకట్రావు, నవీన్ పాల్గొన్నారు.




## మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు ప్రారంభం

**నడిగూడెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

గ్రామాల్లో మహిళలను ఆర్థికంగా ఎదుగుదలకు మహిళా సంఘ బంధాలు బలోపేతం చేస్తాయని సర్పంచ్ మారోజు పార్వతమ్మ వెంకటా చారి అన్నారు. గురువారం కరివిరాల గ్రామంలో వివో బిల్డింగ్ 10 లక్షల వ్యయంతో (పొదుపు మహిళా బృంద సమావేశ మందిరం)నకు తో గ్రామ సర్పంచ్ శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తుందని తెలిపారు. గ్రామంలో ఉన్న మహిళా సంఘాల బలోపేతం కొరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏ.ఈ.లావణ్య, వెలుగు సిసి మహేష్,పంచాయతీ కార్యదర్శి అన్వర్, గ్రామ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, రాణబోతు శోభ, జానీ భాష, పుల్లయ్య, విజయ్, కరివిరాల గ్రామ సంఘ బంధం అధ్యక్షురాలు రణబోతు పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ ఉష, గ్రామ ప్రజలు పాతకోట్ల రవి, మిడిదొడ్డి శీను, సురేందర్ రెడ్డి, జానీ బేగం, మంగమ్మ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**నడిగూడెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టి ఏ పి ఆర్ పిఏ కోదాడ ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రసాదరావు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో అందుకు అనుగుణంగా నిధులు కేటా యించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తే ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ తమ సమస్యలు మాత్రమే పరిష్కారం కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వము రిటైర్డ్ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు శివరామయ్య, గోపి, సుధాకర్ రావు, వి ఎల్ ఎన్ చారి, నిరంజన్ రెడ్డి, వెంకటరెడ్డి, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు

## ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

**నడిగూడెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

202627 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని హాకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల ప్రక్రియ ఈనెల 25న ప్రారంభమైంది. నాలుగవ తరగతిలో ప్రవేశాలకు మండల జిల్లా రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించి మూడు క్రీడా పాఠశాలలకు 120 మంది విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకుంటున్నారు. మార్చి 4 వరకు ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకోవాలి. మండల స్థాయిలో మార్చి 13 నుంచి 17 వరకు ఎంపికలు చేస్తారు. జిల్లాస్థాయిలో మార్చి 31న రాష్ట్రస్థాయిలో ఏప్రిల్ 27 నుంచి మే 1 వరకు ఎంపికలు నిర్వహిస్తారు. నాలుగో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు పైసా ఖర్చు లేకుండా విద్యార్థుల పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది. పలు క్రీడల్లో శిక్షణ ఇస్తారు. హాకీంపేట , కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్ల చొప్పున అడ్మిషన్ ఇవ్వనున్నారు. పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్, మూడవ తరగతి మార్కుల రికార్డు ధ్రువపత్రం, మండల తహసిల్దార్, గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులు జారీ చేసిన కుల పుట్టిన తేదీ ధృవపత్రాలు 10 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఆధార్ కార్డు ధృవపత్రాల జిరాక్స్ ఒరిజినల్ పత్రాలు అందజేయాల్సి ఉంటుంది. క్రీడా పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు రైల్వే, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, పోలీసు, బ్యాంకులు, పోస్టల్ డిపార్ట్మెంట్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, పి ఈ టి, ఫిజికల్ డైరెక్టర్, కోచులు, కార్పొరేట్ సెక్టార్ లో అవకాశాలు ఉంటాయన్నారు. విద్యార్థుల ప్రతిభకు ప్రాధాన్యత ఉంటుంది.

# అర్హులైన ప్రతి పేద వారికి ఒక్కరికి లోన్లు అందే విధంగా చూడాలి

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 26**

నందికొండ పురపాలక సంఘం కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో (టౌన్ లెవెల్ ఫెడరేషన్) మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నందికొండ పట్టణంలో ఉన్నటువంటి స్వయం సహాయక సంఘాల ద్వారా స్ట్రీట్ వెండర్ లోన్స్ మరియు పీఎం. స్వనిధి కింద అర్హులైన ప్రతి ఒక్కరికి లోన్స్ అందేలా టార్గెట్ ను పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ లోన్స్ తీసుకున్నవారు తొందరగా క్లియర్ చేసి మళ్ళీ ఎక్కువ లోన్ తీసుకొనుటకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ నందికొండ పట్టణంలో వివిధ సంఘాలలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకుల సభ్యులను గుర్తించి వారికి వివిధ రంగాలలో ఉపాధి చూపేలా ట్రైనింగ్



కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎం సి శివాజీ , టిఎంసి బక్కయ్య , రిసోర్స్ పర్సన్స్, మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుర్చీలు, పెన్నులు అందజేత

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు ఎన్‌పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ తన్నీరు రాంప్రభు, సెక్రటరీ తన్నీరు నిర్మలాదేవి సౌజన్యంతో గురువారం కుర్చీలను అందజేశారు. అలాగే విద్యార్థులందరికీ పెన్నులు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే 10వ తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు రూ. 5,116 నగదు బహుమతిని ప్రకటించారు. ఈ బహుమతి విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడంతో పాటు ఉన్నత ఫలితాల సాధనకు దోహదపడుతుందని తెలిపారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బాతరాజు ఆగయ్య మాట్లాడుతూ




ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ రమాదేవి, గ్రామస్తులు నర్సింగ్ రాజు, గరిషె శేఖర్ (చిట్టిబాబు), ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## తాగునీటి సమస్యకు పరిష్కారం మున్సిపల్ చైర్మన్



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 12 వార్డుల్లో నీళ్ల రాకపోవడం, రాబోయే ఎండాకాలం లో నీటి సమస్యను పూర్తిగా పరిష్కరించడానికి అనుముల వాగులో హాలియా మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతల చంద్రరెడ్డి బోర్లను వేయించారు. ఆయన వెంట 10వార్డ్ కౌన్సిలర్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు, 11వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, 12వ వార్డు కౌన్సిలర్ ఎడవల్లి మేరీ రంజిత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

: చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని 7 హోటల్ సమీపంలో గురువారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు. హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్లే మార్గంలో 7 హోటల్ సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా మృతుడి వయస్సు సుమారు 50 నుంచి 60 సంవత్సరాలు ఉంటుందని గుర్తించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడటం వలన మృతిచెంది ఉంటాడని పేర్కొన్నారు. మృతుడు నలుపు రంగు స్వెటర్, బ్రౌన్ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించునట్లు తెలిపారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు చిట్యాల ఎస్ఐ 8712670187, నార్కట్ పల్లి సీఐ 8712670148 నెంబర్లకు సమాచారం అందించగలరని ఎస్ఐ పేర్కొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న గండ్ర జ్యోతి

**శాయంపేట, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**

శాయంపేట మండల కేంద్రానికి చెందిన కుసుమ రాజు కుమార్తె నిశ్చితార్థ వేడుక గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్, బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆమె ఆత్మీయంగా మాట్లాడి, వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. వధూవరులు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ దాసి శ్రవణ్ కుమార్, శాయంపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గాదె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో రోడ్ల పనుల పురోగతి పై మంత్రి కోమటిరెడ్డి సమీక్షి

**నిర్ణీత గడువులోగా అన్ని రోడ్లు పూర్తి కావాలని ఆదేశించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త .ఫిబ్రవరి 26**



నల్గొండ జిల్లాలో జరుగుతున్న రహదారులు మరియు వంతెనల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయం "ఇందిరాభవన్"లో ఆర్!!బీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధారం, అప్పాజిపేట, బ్రాహ్మణవెల్లంల రహదారి పనుల పురోగతిని పరిశీలించి, రెండు నెలల్లోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. సోమనవాగుపై నిర్మాణంలో ఉన్న పగిడిమర్రి వంతెన పనులను మూడు నెలల్లోగా పూర్తి చేయాలి . పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. కనగల్ జంక్షన్ నుంచి కనగల్ గ్రామం వరకు నాలుగు లేన్ల



రహదారి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. కనగల్-తిమ్మన్నగూడెం రహదారి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మామిడాల, గోదోరిగూడెం, ఎల్లమ్మగూడెం గ్రామాల రహదారి పనులపై కూడా సమీక్ష జరిపి, మామిడాలలో సీసీ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని స్పష్టంగా పేర్కొన్నారు. నార్కెట్‌పల్లి-మంద్ర రహదారి పనులను వెంటనే ప్రారంభించాలంటూ సంబంధిత కాంట్రాక్టర్‌కు కఠిన ఆదేశాలు జారీ చేశారు. వైటీపీఎస్ రహదారి పనుల పురోగతిని నల్గొండ సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో కలిసి మంత్రి సమీక్షి ంచారు. జిల్లాలో రహదారి అనుసంధానం మెరుగుపడితేనే అభివృద్ధి సాధ్యమని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. నిర్ణయించిన గడువుల్లో పనులు పూర్తికాకపోతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఆర్డీవో అశోక్ రెడ్డి, ఆర్!!బీ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 19కోట్ల 29లక్షలతో నిర్మించిన రహదారులను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

**నేరేడుచర్ల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో పంచాయతీ శాఖ నిధుల నుండి19.29 కోట్ల రూపాయలతో నిర్మించిన రహదారులను కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, ఎమ్మెల్సీ శంకర్ నాయకులతో కలిసి గురువారం రాత్రి భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాదఉత్తంకుమార్ రెడ్డి ప్రారంభించారు, రూ.10 కోట్ల 75 లక్షలతో నిర్మించిన జాన్ పహాడ్ బైపాస్ రోడ్డును , రూ.2 కోట్ల 10 లక్షలతో నిర్మించిన కనకదుర్గమ్మ గుడి నుండి కోదండ రామాలయం రోడ్డుకు,రూ.2 కోట్ల 80 లక్షలతో బట్టువానికుంట నుండి చింతకుంట్ల రోడ్డుకు, 3 కోట్ల 64 లక్షలతో నిర్మించిన కమలాకర్ నగర్ క్రాస్ రోడ్డు నుండి గంటవారిగూడెం స్టేజి వరకు రహదారులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి పంచాయతీరాజ్ ఈ ఈ వెంకటయ్య డీఈ శ్రీనివాసులు తాహశీల్దార్ సురిగి సైదులు మున్సిపల్ కమిషనర్ నాగరాజు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి ్మ నరసింహారావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి కౌన్సిలర్లు శ్రీనివాస్, ఇంజమూరిశ్రీకాంత్ మహమ్మద్ కలిమ్, బొలిశెట్టి లక్ష్మయ్య, తాళ్ల లావణ్య, కొణతం మంజుల, అరూరి విజయలక్ష్మి ్మ,భుక్యగోపాల్, బైరెడ్డి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## చోరీకి పాల్పడిన నిందితుడు అరెస్ట్



కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:
తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీకి పాల్పడిన దొంగను అరెస్టు చేసినట్లు దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గురువారం డిఎస్పి మీడియాకు వెల్లడించారు. కొండమల్లేపల్లికి చెందిన కనుమూరి నాగరాజు ఈనెల 12వ తేదీన ఇంటికి తాళం వేసి తన అమ్మమ్మ ఊరు పెండ్లిపాకలకు వెళ్ళాడు. మరిసటి రోజు ఇంటికి వచ్చిచూడగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి వెనకాల తలుపులు పగలగొట్టి లోనికి ప్రవేశించి బీరువాలోంచి 67వేల రూపాయల నగదు దొంగిలించినట్లు గుర్తించి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాగరాజు వచ్చిన ఫిర్యాదు మేరకు కొండమల్లేపల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గురువారం కొండమల్లేపల్లిలో ఎస్ఐ అజ్మీర రమేష్ సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఎస్‌కె బాబా అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడమే కాకుండా పోలీసులను చూసి పారిపోతుండగా చాకచక్యంగా పట్టుకుని విచారించగా నాగరాజు ఇంట్లో చోరీ చేసినట్లు నేరం అంగీకరించాడని తెలిపారు. విచారణ అనంతరం దొంగలించిన నగదును స్వాధీనం చేసుకుని నేరస్థుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్న కొండపల్లి ఎస్సై రమేష్‌ను, సిబ్బంది హేమ నాయక్, భాస్కర్లను డిఎస్పి, సిఐ అభినందించి, రివార్డులను అందించారు.

## బదిరుల పాఠశాలలో పుట్టినరోజు వేడుకలు



కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:
కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన గాయత్రి డ్రెస్సెస్ నిర్వాహకులు గాజుల వాణిశ్రీ విశాల్ కుమార్తె చైత్ర జన్మదినం సందర్భంగా గురువారం సోలిడార్ తెలంగాణ బదిరిల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం, విద్యార్థిని విద్యార్థులకు బట్టల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా శాంతి కుంజ్ హరిద్వార్ కొండమల్లేపల్లిశాఖ ఆధ్వర్యంలో పండితులు రామశర్మ ఆచార్య, మాత భగవతీదేవిశర్మ, గాయత్రిదేవి చిత్రపటాలకు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్టినరోజు జరుపుకున్న చైత్రను ఆశీర్వదించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయమూరి విజయలక్ష్మి చంద్రమౌళి, దాచేపల్లి వసంత వెంకటేశ్వర్లు, గాజుల అజిత కుశాల్, సురేష్, ఏరుకొండ చంద్రయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి జాతర ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



చండూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:
ప్రసిద్ధమైన తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామిబ్రహ్మోత్సవాలు(జాతర) ఈనెల27 శుక్రవారం నుండి మార్చి 06 శుక్రవారం వరకు జరుపుతున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. జాతరకు సంబంధించిన ఆహ్వాన పత్రికను గురువారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మి తో కలిసి సోమవారం కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్చి 01 ఆదివారం రాత్రి తెల్లవారుజామున (సోమవారం)పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవము, మార్చి 04 బుధవారం రాత్రి తెల్లవారుజామున (గురువారం) విమాన రథోత్సవము, 05 గురువారం రాత్రి తెల్లవారుజామున (శుక్రవారం) అగ్నిగుండాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ పూజారుల పర్యవేక్షణలో జరగనున్నాయి. ఆవిష్కరణ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి మాట్లాడుతూ జాతర కార్యక్రమాలలో తుమ్మలపల్లి , చండూరు మండల, చండూరు మున్సిపాలిటీ, పరిసర ప్రాంత ప్రజలంతా పాల్గొని ఆ స్వామి వారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి అంబటి నాగిరెడ్డి, ధర్మకర్తలు బోయపల్లి రాములు, కురుపాటి వెంకటమ్మ ముత్తయ్య, జిల్లా నరసింహ, కారువంగ నరసింహశర్మ, కారువంగ తిరుపతయ్యశర్మ, అదేవిధంగా తుమ్మలపల్లి రామలింగేశ్వరస్వామి దేవాలయ మాజీ చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ బోయపల్లి రాజేష్, మాజీ సర్పంచ్ బోయపల్లి యాదయ్య, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఓంకారం, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు శ్రీనివాసరెడ్డి, ముక్కామల శ్రీను, చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగ ఆవిష్కరణ మహోత్సవ ఆహ్వాన కార్యక్రమం

చండూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:
మునుగోడు బ్రాహ్మణ పరిషత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చండూరు మున్సిపాలిటీలో గల హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో మార్చి1 ఆదివారంరోజు శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ మహోత్సవ ఆహ్వాన కార్యక్రమం, అదేవిధంగా మునుగోడు నియోజకవర్గ బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం, అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగనున్నట్లు మునుగోడు బ్రాహ్మణ పరిషత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిరువెల్లి ప్రవీణ్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.




## అగ్రవర్ణ పెత్తందారులను అరెస్ట్ చేయాలి



చండూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:
నాగర్ కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతరలో దళిత, రజక కుటుంబ వ్యక్తులను కులం పేరుతో దూషించి, తీవ్రంగా కొట్టి హింసించి, రెండు నెలల పసికూనను కాళ్ళతో తన్ని చంపిన అగ్రవర్ణ పెత్తందారీ దుర్మార్గులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షి ంచాలని రజక సంఘం జిల్లా నాయకులు పగిళ్ల బిక్షం, బూతారాజు దేవయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ పట్టణంలో చండూరు రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మెరలో జరిగిన మల్లన్న జాతరలో దైవదర్శనానికి వచ్చిన రజక కుటుంబానికి చెందిన గణేష్ మోనిక దంపతులను ఆ గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి, ఆయన అనుచరులు శ్రీనివాసరెడ్డి, ఇతరులు అడ్డుకొని ఘర్షణకు దిగి గణేష్‌పై దాడి చేసి దండం పెట్టినా వినకుండా రెండు నెలల చిన్నపాపను కాళ్లతో తన్ని హత్య చేసిన దుండగులపై నేటికీ హత్యానేరం కేసు నమోదు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో భూతరాజు రాజు, వెంకన్న, సంగెపు మల్లేష్, నాంపల్లి శేఖర్, ఐత రాజు మల్లేష్, భూతరాజు సూర్యం, భూతరాజు శ్రీహరి, పాండు, రాజశేఖర్, వేణు, నరేష్, నాగిని బిక్షం, భూతరాజు అంజయ్య, వెంకన్న, పగిల రాజు, సాయి, శంకర్, రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

## పసిపాప మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

చండూరురూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



చండూరుఫిబ్రవరి 26: నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో కుల దురాహంకారానికి బలైన పసిపాప మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షి ంచాలని చండూరు మండలం బోడంగిపర్తి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వార్డు మెంబర్, రజక సంఘం అధ్యక్షులు ఒట్టికోటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఏళ్ల గడిచినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో కుల వివక్షత పోవడం లేదని మండపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దూషణలు, దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. కులహంకారంతో మానవత్వం, కనికరం లేకుండా రెండు నెలల పసికందును కాలితో తన్ని పసిపాప మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షి ంచి , ఉరితీయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఇంకా బీసీలపట్ల అగ్రవర్ణ కులాలు కుల వివక్ష చూపుతూ అహంకారపూరితంగా ప్రవర్తిస్తున్నారని, బీసీలు అంతా ఏకమై అగ్రవర్ణ కులాలను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని అన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

చింతపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



చింతపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం గ్రామశివారులో గల చిన్న చెరువులో గుర్తుతెలియని 45 నుండి 50 సంవత్సరాల మధ్యగల వ్యక్తి మృతదేహం గుర్తించలేని విధంగా లభ్యమయింది. ఆ వ్యక్తికి గుబురు గడ్డం కలిగి, ఎరుపు, నీలం రంగు గీతలతో ఫుల్ హ్యాండ్ షర్ట్ ధరించి బ్రౌన్‌రంగు ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడు. కుడి చేతికి రాగి కడియం మెడలో తాయత్తు కలిగి ఉన్నాడు, ఎత్తు సుమారు 5అడుగులో ఉన్నట్లు, ఎవరికైనా ఈ వ్యక్తి వివరాలు తెలిసినచో చింతపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## కెఎంపి హెల్పింగ్ హాండ్స్ సేవలు అభినందనీయం

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:
కొండమల్లేపల్లి మండలం కొలుముంతల పహాడ్ గ్రామానికి చెందిన బాక్సింగ్ క్రీడాకారుడు ముఖేష్‌కు కెఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం 20వేల రూపాయల ఆర్థిక సహాయం హెల్పింగ్ హాండ్స్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అందించారు. ముదిగొండ ముఖేష్ బాక్సింగ్‌లో కనబరుస్తున్న ప్రతిభను పొగుడుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్నారు. ముఖేష్ బాక్సింగ్‌లో అత్యధిక ప్రతిభ కనబరుస్తూ ఉత్తరప్రదేశ్‌లోని వారణాశిలో జరిగే యూనివర్సిటీ లెవెల్ బాక్సింగ్ పోటీలకు



ఎంపిక కావడం అభినందనీయమన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడి భారతదేశం గర్వించదగ్గ క్రీడాకారుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. బాక్సింగ్ కిట్, ట్రావెల్ ఖర్చులకు ఇరవైవేలు అందించిన కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. సొసైటీ సేవలు అభినందనీయమని అన్నారు. ఉన్నత విద్యలు చదువుకోవడానికి క్రీడలలో ఎదగడానికి పరిస్థితులు అడ్డు రాకూడదన్నారు. కృషి పట్టుదల ఉంటే పేదరికాన్ని కూడా జయించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కెఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఏరుకొండ రాము, విప్పలపల్లి జితేందర్ యాదవ్, కూనా భానుచందర్, దండు రవి కుమార్, అలంపల్లి విజయ్, బొడ్డుపల్లి మల్లేష్, ఎండి లతీఫ్, వస్పేమందర్, బొడ్డుపల్లి బాలకృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ఆచార్య కొప్పుల అంజిరెడ్డి నియామకం

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26**



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్ గా ఆర్థిక శాస్త్ర విభాగం ఆచార్యులు, ఆర్ట్స్ మరియు సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సౌమ్యుడిగా, పరిపాలన దక్షిత, క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన అధికారిగా మంచి పేరున్న ఆచార్య కొప్పుల అంజిరెడ్డి జీవితం ఆద్యంతం స్ఫూర్తిదాయకం. స్కూల్ డ్రాప్ అవుట్‌గా, ఒక ఏడాది గొర్రెల కాపరుగా.. నేడు విశ్వవిద్యాలయ రెగ్యులర్ రిజిస్ట్రార్ గా నియామకం ఒక స్ఫూర్తిగాథ. నేటి యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సింగారం గ్రామ వాస్తవ్యుడైన ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రాథమిక విద్య స్వగ్రామంలో, అనంతరం మూడవ తరగతి నుండి 9వ తరగతి వరకు చాడా గ్రామంలో, డిగ్రీ వరకు భువనగిరిలో, పీజీ నుండి పీహెచ్డీ వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం కొనసాగించారు. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు, దిగువ మధ్యతరగతి కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన అంజిరెడ్డి తాను ఆరవ తరగతిలో ఉండగా తండ్రి అనారోగ్యం పాలవడంతో ఏడాది కాలం పాటు గొర్రెలు కాపరిగా కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలిచారు. అనంతరం తండ్రికి సహాయకారిగా ఉంటూ విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేశారు.తనతోపాటు తన సోదరుని సైతం పీహెచ్డీ వరకు ప్రోత్సహించి ఉన్నత విద్యావంతులుగా కుటుంబాన్ని తీర్చిదిద్దారు. దశాబ్ద కాలం పాటు సర్దార్ పటేల్ కళాశాలలో అధ్యాపకుడిగా, అనంతరం ఎస్ జి టి అధ్యా పకునిగా, 2007లో మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయంలో ఆర్థిక శాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా విధుల్లో చేరి నేడు రిజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరించారు. విశ్వవిద్యాలయ పరిపాలనలో తనదైన ముద్ర వేస్తూ హాస్టల్ వార్డెన్ గా, ఐక్యూ ఏసీ డైరెక్టర్గా మొట్టమొదట విశ్వ విద్యాలయానికి న్యాక్ గ్రేడింగ్ సాధనలో విశేష కృషి చేశారు. అనంతరం ఆర్ట్స్ మరియు సోషల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాల్ గా సుదీర్ఘకాలం సేవలు అందించడమే గాక ఆడిట్ సెల్ డైరెక్టర్గా, పరీక్షల నియంత్రణ అధికారిగా, ఉప కులపతికి ఓఎస్డిగా సేవలందించి అందరి మన్ననలు పొందారు. విశ్వవిద్యాలయ బాధ్యతలే కాకుండా తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా ఆర్థిక శాస్త్రంలో పరిశోధనలకు తన వంతు కృషి చేస్తున్నారు. రెగ్యులర్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య కొప్పుల అంజిరెడ్డికి ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మరియు అధికారులు ఆచార్య అలువాల రవి, ఆచార్య ఆకుల రవి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.



# ఘనంగా వేముల విపుల్ జన్మదిన వేడుకలు

**చిట్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



నకిరేకల్ శాసన సభ్యుడు వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ జన్మదిన వేడుకలను స్థానిక కనకదుర్గమ్మ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు కౌన్సిలర్ దేశపాక లత రాజేష్, కోనేటి కృష్ణ, కొనసం అశోక్, నూతి సైదులు, శిరబోయిన యాదయ్య, దాసరి నరసింహ, జయరపు శివ, జిట్ట చంద్ర క్రాంత్, జిట్ట సైదులు, ఆవురెండి సురేందర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు లయన్స్ క్లబ్ చేయూత

– పాఠశాలలో విద్యా సామాగ్రి పంపిణీ



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కు అనుబంధంగా పనిచేస్తున్న లయన్స్ క్లబ్ నల్గొండ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ యెదుల్ల అంజి రెడ్డి, సేవా బృందంతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 10వ తరగతి చదువుతున్న 55 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు, జ్యామెట్రీ బాక్సులు, ఒక్కొక్కరికి రెండు పెన్నులు అందజేశారు. అదనంగా పాఠశాల అభివృద్ధి కోసం రూ.5,000 విలువైన క్రీడా సామాగ్రి మరియు రూ.5,000 విలువ చేసే కథల పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అంజి రెడ్డి మాట్లాడుతూ, పరీక్షల సమయం ఎంతో కీలకమైందని, పూర్తి ఆత్మవిశ్వాసంతో సిద్ధమవ్వాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం వేళలో లేచి చదవడం, చదివిన పాఠాలను పునశ్చరణ చేయడం, సమయపాలనతో ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధమవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశలను నెరవేర్చే విధంగా కృషి చేయాలని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. రాములు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అంజి రెడ్డి దాతృత్వం మరియు విద్యార్థులకు అందించిన ప్రోత్సాహం అమూల్యమని పేర్కొంటూ పాఠశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నల్గొండ (డైమండ్) ప్రెసిడెంట్ పిచ్చయ్య , సెక్రటరీ యరమాద అశోక్ , చార్టర్ ప్రెసిడెంట్ ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, వారి విద్యా ప్రయాణానికి ఒక బలమైన మద్దతుగా నిలిచింది.

# ఇంటర్ ద్వితీయంలో 18 మంది గైర్హాజర్

**డిండి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త,**

డిండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్షకు మొత్తం 313 మందికి గాను 295 మంది హాజరైనట్లు 18 మంది గైర్హాజరైనట్లు సి.ఎస్. పాండురంగయ్య తెలిపారు.

# కుమ్మర్ల హక్కులపై దాడి

– ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న గుడి చైర్మన్‌పై ఫిర్యాదు



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26** నార్కట్‌పల్లి తహశీల్దార్ కార్యాలయం వెనుక సర్వే నంబర్ 591లోని ప్రభుత్వ భూమిని అన్ని కులాల కమ్యూనిటీ హాళ్లు, దేవాలయాల నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించింది. మూడు సంవత్స రాల క్రితం అదే భూమిలో కుమ్మర కులానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శ్రీ అయ్యప్ప గుడి వెనుక ఉన్న స్థలాన్ని అధికారికంగా కేటాయించారు. అయితే, కుమ్మరులు హాల్ నిర్మాణానికి ముందడుగు వేయగానే గుడి చైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు ఆ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే గుడి చుట్టూ మూడు వైపుల ప్రభుత్వ భూమి ఆక్రమించబడిందని, ఇప్పుడు కుమ్మర్లకు కేటాయించిన స్థలంపై కూడా కన్నేశారు అని ఆరోపించారు. "ఇది కేవలం భూమి వివాదం కాదు – ఇది వెనుకబడిన వర్గాల హక్కులపై దాడి. ప్రభుత్వం కేటాయించిన భూమిని ఎవరైనా వ్యక్తిగతంగా స్వాధీనం చేసుకోవడం చట్ట విరుద్ధం. వెంటనే ఆక్రమణలను తొలగించి, కుమ్మరుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలి" అని కుమ్మర సంఘం జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి డిమాండ్ చేశారు. ఈ అంశంపై తహశీల్దార్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే భారీ స్థాయిలో ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మనగోటి వెంకన్న, మండల శాఖ అధ్యక్షులు మిడిదొడ్డి రాజు, పట్టణ శాఖ అధ్యక్షులు రాధారపు దేవయ్య, మండల కమిటీ సభ్యులు బొడ్డుపల్లి శంకర్, బొడ్డుపల్లి వెంకటేష్, రాధారపు యాదగిరి, మిడిదొడ్డి లింగస్వామి, కొడిమాల చిరంజీవి, చేతరాజు సత్తయ్య, సిలువేరు పరమేశ్, పోతుగంటి యాదయ్య, కొడిమాల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి మాస కల్యాణోత్సవం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26**



భద్రాద్రి శ్రీ సీతా రామచంద్ర స్వామిని తలపించే విధంగా నార్కట్పల్లి మండలం మండ్ర,చిన్న తుమ్మల గూడెం గ్రామ శివారులో అనంత స్వర్ణ గిరి పై కొలువైయున్న శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి వారి మాస కల్యాణోత్సవం నవమి తిథిని పురస్క రించుకొని ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాత,వ్యవస్థాపక అధ్యక్షులు ఉండ్రా లింగారెడ్డి భాగ్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి మణికంఠచార్యులు, పురోహితులు ఉత్తరపల్లి నరసింహ చార్యులు,అర్చక బృందం వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారి మాస కల్యాణ మహోత్సవం కన్నుల విందుగా నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, స్వామివారికి,అమ్మవారికి అభిషేకములు,నూతన పట్టు వస్త్రాలు, జీలకర్ర బెల్లం, ముహూర్తం వంటి కల్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ ఆద్యంతం ఎంతో ఆధ్యాత్మిక భావనతో భక్తిపారవశ్యాల మధ్య స్వామి వారి మాస కల్యాణోత్సవం ఘనంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.నార్కెట్పల్లి మండల చుట్టుపక్కల గ్రామాలతో పాటు కక్కిరేణి తదితర గ్రామాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# ఘనంగా వేముల విపుల్ కుమార్ జన్మదిన వేడుకలు

– విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26** నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని నార్కట్‌పల్లి మండలంలో ఎమ్మెల్యే అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నార్కట్‌పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లా పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నక్కలపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పబ్లిక్ పరీక్షల దృష్ట్యా ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్స్ తదితర పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, "యువత భవిష్యత్తు దేశ భవిష్యత్తు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు,నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిరుగుడు రవి యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు శివ, ఆకాశ్, శివశంకర్, లోకేష్, నరేష్, సిద్ధు, చరణ్ తదితరులు హాజరయ్యారు. విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రి అందించడంతో పాఠశాల సిబ్బంది మరియు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.



# సమాజానికి రాబోయే తరాలను తయారు చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది

### కేంద్ర సాంస్కృతిక శాఖ, పి ఎం.శ్రీ పాఠశాలల జాయింట్ సెక్రెటరీ, నోడల్ అధికారి కమలేష్ కుమార్ మిశ్రా .




**నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త .ఫిబ్రవరి 26** జిల్లాలో పీఎం శ్రీ పాఠశాలల అధ్యయనం నిమిత్తం రెండు రోజుల నల్గొండ జిల్లా పర్యటన నిమిత్తం జిల్లాకు వచ్చిన జాయింట్ సెక్రటరీ కమలేష్ కుమార్ మిశ్రాకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పి ఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపల్స్ తో నిర్వహించిన సమీక్ష సందర్భంగా కమలేష్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ సమాజంలో గురువులకు ఉన్నంత గౌరవ, మర్యాదలు మరెవరికి లేవని, అయితే అదే సమయంలో భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందని అన్నారు. అందువల్ల టీచర్లందరూ రాబోయే తరాలను తీర్చిదిద్దడం పైనే ఆలోచన చేయాలని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో పిఎం శ్రీ పాఠశాలల ద్వారా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా అభ్యసనను సరైన పద్ధతిలో విద్యార్థులకు చేరవేయడం, ఎల్లప్పుడు విద్యార్థులు అప్ డేట్ గా ఉండేలా చూడడం, అవకాశాలను అందిపుచ్చుకుని 21వ శతాబ్దానికి తగ్గట్టుగా వారిని తీర్చిదిద్దడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన మౌలిక సదుపాయాలు, నిధులు మంజూరు చేయడం జరుగు తుందని అన్నారు. పి ఎం శ్రీ పాఠశాలలకు ఇస్తున్న కంప్యూటర్లు, టింకరింగ్ ల్యాబ్స్ వంటి అన్ని సదుపాయాలను విద్యార్థులు ప్రత్యక్షంగా వినియోగించు కునేలా చూడాలని, ముందుగా పీఎం శ్రీ పాఠశాలల్లో పనిచేసే ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు అందరూ కంప్యూటర్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ,కంప్యూటర్లో కనీస సామర్థ్యాలు తెలిసి ఉండాలి అన్నారు. యోగ హ్యాండీక్రాఫ్ట్స్ తదితర వాటిపై దృష్టి సారించాలని, ప్రముఖ వ్యక్తుల చరిత్రలను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిలో చైతన్యం నింపాలని, విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసు కోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పిఎం శ్రీ పాఠశాలల కింద మంజూరైన నిధులతో అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబులు, వాననీటి నిలువ కట్టడాలు, సైన్స్ ల్యాబులు, టాయిలెట్ బ్లాక్ ల వంటివి చేపడుతున్నామని,జిల్లాకు మొత్తం 98 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 20 పూర్తి చేయడం జరిగిందని, తక్కినవి కూడా త్వరలోనే పూర్తి చేస్తామని,పి ఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, టీచర్లు విద్యార్థులకు మెరుగైన గుణాత్మక విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.అంతకుముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో ఉన్న 43 పిఎం శ్రీ పాఠశాలల్లో చేపట్టిన కార్యక్రమాలు, ఫలితాలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా యంత్రాంగం జాయింట్ సెక్రెటరీ కి తెలియజేసింది .రాష్ట్ర విద్యాశాఖ ప్రతినిధి ఉషారాణి, డీఈఓ బిక్షపతి, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు,పి ఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపల్స్ ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఉద్యోగులకు రెండో పీఆర్సీని అమలు చేయాలి

### ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ విడుదల చేయాలి

### చావ రవి డిమాండ్




**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్గొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ.. ఐదేళ్ళకోమారు అమలు చేయాల్సిన వేతన సవరణను ఎనిమిదేళ్ళవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవటం సమంజసం కాదని, గత ప్రభుత్వం 30 నెలలు ఆలస్యం చేసిందని, ఈ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు. ఇప్పటికే 32 నెలలు గడిచినందున ఇంకా జాప్యం చేయకుండా, పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని సంఘాలతో చర్చించి సమంజసమైన ఫిట్మెంట్ తో 2023 జులై 1 నుండి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో చావ రవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని తప్పుబట్టారు. 2024 మార్చి నుండి రిటైరైన ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, డిఎ వాయిదాలను విడుదల చేయాలని కోరారు. నూతన రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 కి అనుగుణంగా ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి డిఈఒ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ తదితర పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయడం ద్వారా విద్యా శాఖలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల సిఆర్టీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, గురుకులాల్లో ఉపాధ్యాయులపై బోధనేతర పనుల బారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలనే ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అయితే ఉద్యోగులు, పెన్షనర్లపై చందా భారాన్ని తగ్గించాలని కోరారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ పాఠశాలలు, కెజిబివి, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కూడా తొలిదశలోనే ఇహెచ్ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. టెట్ మినహాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అర్హత మార్కులను తగ్గించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస్ చారి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ, కోశాధికారి వడిత్య రాజు, జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, నలపరాజు వెంకన్న, ఎ చిన వెంకన్న, కొమర్రాజు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచి కెనాల్ ఎత్తిపోతల పథకం పనులపై సమీక్ష

**చింతలపాలెం (ప్రభాత వార్త) ఫిబ్రవరి 26:**

సెప్టెంబర్‌కు ముక్త్యాల బ్రాంచి కెనాల్ పూర్తి 45 వేల ఎకరాలకు సాగునీరు 23 గ్రామాలకు సాగునీరు మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచి కెనాల్ ఎత్తిపోతల పథకం పనులను రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సందర్శించారు. అనంతరం ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రూ 1642 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టు ద్వారా మూడు మండలాల్లోని 23 గ్రామాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. మట్టపల్లి మండలంలోని 9 గ్రామాలు, చింతలపాలెం మండలంలోని 5 గ్రామాలు, మేళ్లచెరువు మండలంలోని 9 గ్రామాలు ఈ పథకం పరిధిలోకి వస్తాయని వివరించారు. 16 మెగావాట్ల సామర్థ్యంతో నాలుగు పంపు సెట్ల ద్వారా 160 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తి సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి 198 ఎకరాల భూసేకరణ చేపట్టి రైతులకు రూ.53 కోట్ల పరిహారం చెల్లించినట్లు తెలిపారు. వచ్చే సెప్టెంబర్ నాటికి పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసు కుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల ఎస్సీ నాగ భూషణం, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, చిలకల శ్రీనివాసరెడ్డి, మోర్తాల సీతారెడ్డి, తోట అంజయ్య, లకావత్ సైదులు, జెట్టి నాగిరెడ్డి, కాంట్రాక్టర్లు, రైతులు పాల్గొన్నారు.








# జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.

**దేవరకొండ, పిబ్రవరి 26,ప్రభాత వార్త :**



దేవరకొండ భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్థానిక స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ యువతలో సామాజిక బాధ్యతాభావం, సేవా గుణం మరియు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కాకుండా, టీమ్‌వర్క్, క్రమశిక్షణ (డిసిప్లిన్), ఆత్మవిశ్వాసం వంటి విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రధాన శక్తి అని పేర్కొన్న ఆయన, క్రీడల ద్వారా శారీరక దృఢత్వం మరియు మానసిక ఆరోగ్యం మెరుగుపడతాయని, యువత స్పోర్ట్స్ పట్ల ఆసక్తి పెంచుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నేరేడుగొమ్ము మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ పాప నాయక్, మాజీ కౌన్సిలర్ జయప్రకాష్, సర్పంచులు కొర్ర రాంసింగ్, బాబురాం నాయక్, లక్పతి, రమేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలి

### డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్.



**దేవరకొండ, పిబ్రవరి 26,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిఎన్టి హాస్టల్ మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల దేవరకొండ నందు ప్లాస్టిక్ వస్తువుల వినియోగం దాని పర్యవసనాలు అనే అంశంపై వ్యాసరచన లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులను వినియోగించడం వల్ల అనేక అనర్థాలు, పరిమాణాలు ఏర్పడుతున్నాయి ప్లాస్టిక్ వాడకం వల్ల వ్యర్థలూ పేరుకుపోయ్యి పర్యావరనం కలుషితం అవుతున్నాయి అందువలన విద్యార్థులు, మేధావులు,సామాజిక కార్యకర్తల అందరూ దీనిపైన అవగాహన కలిగి పర్యావరణానికి మానవాళికి ఆటంకం కలిగించేటటువంటి ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి సమాజానికి మానవాళికి మేలు కలిగే విధంగా ఉండాలని ప్రతి ఒక్కరు మీవంతు బాధ్యతగా మీయొక్క పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ చల్లేటి భాస్కరాచారి, రెడ్డి కోటేశ్వరరావు,పున్న వెంకటేష్,వరాల పెద్ద రామచంద్ర యాదవ్, పాఠశాల హెడ్మాస్టర్లు కళమ్మ,పరంజ్యోతి,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరికి నూతన అదనపు కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన కె. వెంకారెడ్డి

### రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకతకు ప్రాధాన్యం పెండింగ్ సమస్యల పరిష్కారమే తొలి లక్ష్యం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా కె. వెంకారెడ్డి గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా రెవెన్యూ యంత్రాంగంతో సమావేశమై, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలు, భూ వివాదాలు, ధరణి పోర్టల్‌కు సంబంధించిన అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. కె. వెంకారెడ్డి గతంలో శేరిలింగంపల్లి ప్రాంతంలో డిప్యూటీ కలెక్టర్ మరియు తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించారు. పరిపాలనలో సమర్థవంతమైన విధానాలు అమలు చేసి, ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన అధికారిగా గుర్తింపు పొందారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాకు అదనపు కలెక్టర్‌గా బదిలీ చేసింది.

#### రెవెన్యూ సేవల్లో వేగం , పారదర్శకత.

జిల్లాలో భూ సంబంధిత సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్స్ జారీ, భూ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ధరణి దరఖాస్తుల పరిష్కారం వంటి అంశాల్లో వేగవంతమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సేవలు అందించడం అధికారుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. పెండింగ్ ఫైళ్లపై ప్రత్యేక దృష్టిజిల్లాలో వివిధ తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన భూ సమస్యలు, మ్యూటేషన్ కేసులు, పాస్‌బుక్ సమస్యలు ఆలస్యం కాకుండా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు.

#### ప్రజలకు అందుబాటులో పరిపాలన.

..ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా పరిగణించి, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

#### జిల్లా అభివృద్ధికి కృషి..

.జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం తన ముఖ్య లక్ష   ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారులు, సిబ్బంది నూతన అదనపు కలెక్టర్‌కు అభినందనలు తెలియజేసి, జిల్లాలో సమర్థవంతమైన పరిపాలన అందించడంలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# తుక్కాపురంలో జాతీయ సేవా పథకం కార్యక్రమాలు

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**




లక్ష్మీ   ్మనరసింహస్వామి కళాశాల జాతీయ సేవా పథకం విభాగం 1 శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం లక్ష్మి   ్మ నరసింహ స్వామి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేశారు. వారం రోజులుగా వాలంటీర్స్ ఊర్లో పచ్చదనం పరిశుభ్రత ,చెట్ల తొలగింపు, మెడికల్ క్యాంపు, రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి చెట్లకు రంగులు వేయడం, ఊర్లో విద్య, ఆరోగ్య సర్వే పలు రకాల సేవలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సర్పంచి జనగాం పాండులు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం లో భాగంగా తుక్కాపురం గ్రామాన్ని ఎంచుకొని అన్ని రంగాలపై అవగాహన కల్పించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాసాల లింగస్వామి యాదవ్, గ్రామపంచాయతీ సెక్రటరీ లోకేష్, ప్రోగ్రాం అధికారి తోటకూరి రామకృష్ణ, పాలక మండలి సభ్యులు రత్నపురం శ్రీకాంత్, జాతీయ సేవా పథకం వాలంటీర్స్ పాల్గొన్నారు.

# యాదాద్రికి యువ ఐఏఎస్ అధికారి

### సమగ్ర అభివృద్ధికి శ్రీకారం

### విద్య,వైద్యం, సంక్షేమం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్‌గా 2015 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అనురాగ్ జయంతి గురువారం అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. నూతన కలెక్టర్‌కు అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పరి చయ సమావేశం నిర్వహి ంచారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారుల నుంచి ప్రాథమిక వివరాలు తెలుసుకున్నారు. పెం డింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, ప్రజా సమస్యలు, కీలక అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

#### విశేష అనుభవం కలిగిన పరిపాలనా అధికారి.

..అనురాగ్ జయంతి తన పరిపాలనా సేవలో పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా భోధన్, ఖమ్మం జిల్లాల్లో సబ్ కలెక్టర్‌గా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూ గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో విశేష కృషి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఖైరతాబాద్, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తూ పట్టణాభివృద్ధి, పారిశుద్ధం, మౌలిక వసతుల విస్తరణలో సమర్థవంతమైన పరిపాలన అందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగవంతమైన చర్యలు తీసుకునే అధికారిగా మంచి గుర్తింపు పొందారు.

#### అభివృద్ధి,సంక్షేమానికి ప్రాధాన్యం..

.ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల బలోపేతం, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహ దారులు, పారిశుద్ధం, గృహ నిర్మాణం వంటి మౌలిక సదు పాయాల అభివృద్ధికి ప్రాద ్ాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, రైతుల సంక్షేమం, మహిళా సాధికారతకు సంబంధించిన కార్యక్రమాలను సమ ర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు.

#### పారదర్శక పరిపాలనకు కట్టుబాటు..

.జిల్లా పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం పరిపాలన ప్రధాన బాధ్యత అని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పరిపాలనను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.

#### అభివృద్ధి దిశగా జిల్లా ముందుకు...

యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్యాత్మిక, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. నూతన కలెక్టర్ బాధ్యతలు చేపట్టడంతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత ప్రాధాన్యం లభిస్తుందని ప్రజలు, అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భువనగిరి వార్త

# సమస్యలను పరిష్కరించాలని సిజిఎంకు విన్నవించిన ఉపసర్పంచ్ రమేష్

**రామన్నపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



పట్టణంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సి.జి.ఎం బాలస్వామిని గురువారం రామన్నపేట ఉపసర్పంచ్ మోటె రమేష్ కలుసుకొని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూపట్టణంలోని బీసీ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న స్తంభాలకు ఎల్.టి, 11కె.వి, 33 కె.వి లైన్లను ఒకటే పెద్ద స్తంభాలకు బిగించే విధంగా చూడాలని, ఎస్సీ కాలనీలోని గొర్ల మల్లయ్య ఇంటి మీద నుండి వెళ్తున్న 11కె.వి విద్యుత్తు లైను ను తొలగించాలని కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న కరెంటు స్తంభాలను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నకరికంటి సుదర్శన్, బండ లింగస్వామి, మోటె మహేష్, జాడ సంతోష్ ,సుర్వి హరిబాబు, ఊటుకూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి26, ప్రభాత వార్త:**



పేదవారి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అన్నారు, మున్సిపల్ కేంద్రంలోని గురువారం 13వ వార్డు, ఆరో వార్డులో వేముల వాసుదేవ్, ఎదనోజు పద్మజ ప్రభాకర్ నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, కౌన్సిలర్ రావుల జంగయ్య, సూరపల్లి రాధిక రమేష్, కాంగ్రెస్ నాయకులు గంజి గణేష్, తాటి నరసింహ, కొండ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి లక్ష పుష్పార్చన

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి26, ప్రభాత వార్త:**





_:మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 23వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రోజున దేవాలయ చైర్మన్ కోట పుష్పలత మల్లారెడ్డి ఆధ్వర్యంలో హోమం,బలిహరణం, లక్ష పుష్పార్చన కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గట్టు పాండురంగారెడ్డి ,పడమటి మహిపాల్ రెడ్డి, కోట అజిత్ రెడ్డి ,నూకల లింగస్వామి యాదవ్ ,రంగం మధు గుప్తా, కోట భూపాల్ రెడ్డి, కోట సత్తిరెడ్డి ,కట్కూరి శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల చారి ,కోట మధు మోహన్ రెడ్డి, కోట రంగారెడ్డి, మంచాల నవీన్, మేకల తిరుమలేష్ యాదవ్,సిరిపంగి రాములు, పట్నం పారిజాత ,కర్నాటి భార్గవి, దారెడ్డి ఐశ్వర్య, చుక్క మంజుల, ఆవుల మాధవి తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని 8 వార్డులో గురువారం దిగాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మిర్యాలగూడ శాఖను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలను గాయత్రి బ్యాంక్ శాఖ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, 8 వార్డు కౌన్సిలర్ ఆంగోతు చక్రి నాయక్ తోపాటు కౌన్సిలర్లు అవుట శ్రీను, ధైద సామ్ సుందర్, మాజీ కౌన్సిలర్లు పాతూరు ప్రసాద్, నాగలక్ష్మి ్ర బ్యాంకు చైర్మన్, డైరెక్టర్ లతో పాటు



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్ , జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ





## ఆస్థి పన్నుల వసూలుకు స్పెషల్ డ్రైవ్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్నుల వసూలుకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో భవన యజమానులు బకాయి ఉన్న స్థిరాస్తి, నీటి పన్ను లతో పాటు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దెల వసూళ్ల కోసం తమ సిబ్బంది చేత స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక వనరుల బలోపేతం ద్వారా పట్టణపరిధిలో అభివృద్ధిపనులు వేగవంతం చేయడమే లక్ష ్యంగా చెపడుతున్న కార్యక్రమానికి ప్రజలు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, రహదారుల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ వంటి పౌర సేవలను మెరుగుపర్చి ప్రజలకు మోలిక వసతులు కల్పించానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఈ వెంకన్న, ఆర్ ఓ జ్ఞానేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రుణాలు

**మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్**

**హాలియా, ప్రభాత వార్త, ఫిబ్రవరి 26:**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం స్వ నిధి పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రుణాలు అందేలా మెప్మా సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ తెలిపారు. గురువారం హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో టౌన్ లెవెల్ ఫెడరేషన్ (టిఎల్ఎఫ్) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని స్వయం సహాయక సంఘాల బలోపేతం, స్ట్రీట్ వండర్ ల ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు లక్ష ్యంగా ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పట్టణంలోని చిన్న వ్యాపారుల ఆర్థిక స్థితి మెరుగుపడేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస మాట్లాడుతూ ఇప్పటికే రుణాలు పొందిన లబ్ధిదారులు సకాలంలో రుణాలను చెల్లిస్తే తదుపరి దశల్లో అధిక మొత్తంలో రుణాలు పొందే అవకాశం కలుగుతుందని వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచి మరింత మంది లబ్ధిదారులను చేర్చాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హాలియా పట్టణంలోని వివిధ సహాయక సంఘాలలో ఉన్న సభ్యులను గుర్తించి వారికి అనుకూలమైన రంగాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణ పేదల ఆర్థిక స్వలంబనకు మెప్మా కార్యక్రమాలు కీలకమని తెలిపారు. కార్యక్రమంలో డిఎంసి శివాజీ, టీఎంసీ పద్మ, రిసోర్స్ పర్సన్స్ మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు



## డాక్టరేట్అందుకున్న శివకుమార్ గ్రామసుల ఘన సన్మానం



**మోత్కూర్ రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

మోత్కూర్ మండలం సదర్శాపూర్ గ్రామం చెందిన తీగల శివ కుమార్ ఎమ్మెస్సీ జియాలజీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి సైన్స్ కళాశాలలో జియాలజీ డిపార్ట్మెంట్లో జియాలజీ అండ్ జియో కెమిస్ట్రీ ఆ పొదిలి గ్రానైట్ ప్రకాశం డిస్ట్రిక్ట్ ఆంధ్ర ప్రదేశ్ అంశం పైన జి నాగేంద్రబాబు పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ పొందాడు. గురువారం సదర్ షాపురం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈగల బ్రదర్స్ పరుశురాములు మహేష్, విజయ్, భూపాల్, సురేష్, రాజాసింగ్, నరేష్, తీగల శ్యాము, నాని, చింటూ, తదితరులు పాల్గొన్నారు

## పసిపాపను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఆత్మకూరు ( ఎం), ఫిబ్రవరి 26:**



నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెరలో మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా, రజక కులానికి చెందిన రెండు నెలల పసిపాప బేబీ మోనికను కాలుతో తన్ని హత్య చేసిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ తో పాటు మరో ఏడుగురు రెడ్డి వర్గానికి చెందిన వారిని కఠినంగా శిక్షి ంచాలని రజక సహకార సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి మురళీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రజక సహకార సంఘం భవనంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రజక సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి బుచ్చయ్య మాట్లాడుతూ, పసిపాప మృతికి కారకులైన ఏ పార్టీకి చెందిన వారైనా సరే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని హత్య నేరం కింద కేసులు నమోదు చేసి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి దోషులను శిక్షి ంచడంతోపాటు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పైల్ల ప్రశాంత్, మాజీ అధ్యక్షులు వెలిమె కన్నె సత్యనారాయణ, రజక వృత్తిదారుల సంఘం జిల్లా సలహాదారులు ఎలిమినేటి నగేష్, సీనియర్ నాయకులు ఎలిమినేటి ఎలంధర్, రజక సంఘం నాయకులు స్వామి, వెంకటేష్, శ్రీను, యాదయ్య, శంకరయ్య, కనకయ్య, కిష్టయ్య, మచ్చ గిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటన బాద్యులను అరెస్టు చేయాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర జాతరలో చిన్నారి మృతికి కారణమైన బాధ్యులందరిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రకుల పెత్తందారిల తీరుతో పసిపాప మరణించిందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. దైవ దర్శనంకోసం వెళ్లిన వారిని దర్శనం టికెట్ల పేరుతో నిలువరించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, సుకన్య, గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభ్యాస్ "టెక్నో హై స్కూల్" లో ఘనంగా స్వపరిపాలన వేడుకలు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 ప్రభాతవా**



మిర్యాలగూడ పట్టణంలోని అభ్యాస్ టెక్నో హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) లో విద్యార్థినీ విద్యార్థులు గురువారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా వేదశ్రీ, ఎం ఈ ఓ గా జె.గీతిక, డీఈవోగా జి. ప్రసన్న, ఆర్డీవో గా ఎం. మణి ప్రియ, కలెక్టర్ గా రోహన్ కృష్ణ, సబ్ కలెక్టర్ సాక్షి తా రెడ్డి, ఆర్జెడిగా మణి ప్రియ, ఎడ్యుకేషన్ సెక్రటరీ గా సింధు, ఎడ్యుకేషన్ మంత్రిగా ఎం రితీష్, పాత్రలు పోషించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి, కరస్పాండెంట్ వంగాల పుష్పలతలు హాజరయ్యారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి తహసీల్దారుగా జగన్

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడి నిస్ట్రేషన్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న జగన్ గురువారం భువనగిరి తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు.

# రైతు భరోసాపై సిపిఎం ఆందోళన

గరిడేపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :



రబీ సీజను చివరి దశకు చేరుకున్నప్పటికీ రైతు భరోసా నిధులను రైతులకు విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ ఆరోపించారు. రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలంటూ మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి తాసిల్దార్ స్రవంతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా నిధులు రాకపోవడంతో రైతులు అప్పులు చేసి పంటలు వేశారని తెలిపారు. అంతేకాక విపరీతంగా పెరిగిపోయిన ఎరువుల ధరలను దృష్టిలో పెట్టుకొని రైతులు అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రోజుకో మాట చెబుతూ రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల అనంతరం రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చి ఎన్నికలు పూర్తయి 10 రోజుల దాటుతున్న ఇప్పటికీ నిధులు విడుదల చేయలేదని అన్నారు. హామీ ఇచ్చి దాటవేత వైఖరిని అవలంబిస్తున్న తీరు సరైంది కాదని ఆయన విమర్శించారు. అధికారంలోకి రాకముందు ఎకరానికి 15000 ఇస్తామని చెప్పి 12,000 మాత్రమే ఇవ్వటం సబబు కాదన్నారు. రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి లక్ష రూపాయల వరకే చేసి మిగతా లక్ష రూపాయలు పై గత ప్రభుత్వం చేసిన అప్పుల విషయమని చెప్పటం అన్యాయమని ఆరోపించారు. నిరుద్యోగులకు 2500 ఇస్తామని చెప్పి, పెన్షన్ 4,000 కు పెంచి అందిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ప్రభుత్వం అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రైతులకు సక్రమంగా రుణమాఫీ చేయక పోవడం, అవసరమైన సమయంలో రైతు భరోసా అందించక పోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులకు ఉన్న రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో మాఫీ చేసి కొత్త రుణాలు వచ్చేటట్లుగా ప్రభుత్వం బ్యాంకర్లతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల సైదయ్య, టేకుమట్ల వెంకన్న, శ్రీనివాస్, సైదయ్య, అంబటి బిక్షమయ్య, యానాల సోమయ్య, నందిపాటి మట్టయ్య, జుట్టుకొండ కలమ్మ, అర్జున్ పాల్గొన్నారు.

## పొనుగోడు వాసికి పీహెచ్ డి పట్టా

**గరిడేపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన యువ విద్యావేత్త సిహెచ్ రాజశేఖరెడ్డి ప్రతిష్టాత్మకమైన పీహెచ్డీ పట్టాను పొందారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ మెడికల్ సైన్సెస్ లో ఫజ్జ మెట్రిక్ స్పేస్లలో స్థిర బిందు ఫలితాలు అని అంశంపై ఆయన అధ్యయనం చేసి విస్తృత పరిశోధన చేసినందుకుగాను ఈ డాక్టర్ రేట్ ను అందుకున్నారు. గణిత శాస్త్రంలో ప్రావీణ్యం సాధించిన రాజశేఖర్ రెడ్డి తన పరిశోధనలో ఆధునిక గణిత సూత్రాలకు కొత్త దిశను చూపారు. స్థిర బిందు సిద్ధాంతానికి సంబంధించిన వివిధ ప్రమేయాలు, గణిత ప్రక్రియలు, నమూనాలపై లోతైన విశ్లేషణ చేసి అకడమిక్ వర్గాల ప్రశంసలు పొందారు. క్లిష్టమైన గణిత భావనలను సులభీకరించే దిశగా ఆయన చేసిన కృషికి ఫలితం దక్కింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చేసిన పరిశోధన భవిష్యత్తు శాస్త్రీయ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయనని ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి డాక్టరేట్ ను సాధించడం పట్ల గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, మిత్రులు



హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుంచి ఎదిగి ఉన్నత విద్యలో రాజశేఖర్ రెడ్డి ప్రతిభ చాటడం నేటి యువతకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. డాక్టరేట్ సాధించిన డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తన విజయానికి కుటుంబ సభ్యులు, గురువులు అందించిన ప్రోత్సాహమే ప్రధాన కారణమని తెలిపారు. గణిత శాస్త్రంలో మరింత పరిశోధన చేసి సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తానని ఆయన తెలిపారు.

# రెవిన్యూ భూముల కేటాయింపులపై అభ్యంతరం

తుర్కపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలో రెవిన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు చాలా తక్కువగా ఉన్నాయని భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ కార్యాలయాల విస్తరణ ,ప్రజా అవసరాల కోసం రావాల్సిన స్థలం లేదని తుర్కపల్లి గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం, ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్ గ్రామపంచాయతీ పాలకవర్గం సన్మానించారు. అనంతరం వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను కేటాయించకూడదని, ఇప్పటికే కేటాయించిన భూములను కూడా తక్షణమే రద్దు చేయాలని కోరుతూ గ్రామపంచాయతీ తీర్మానాన్ని తహసిల్దార్ కు అందజేశారు. గ్రామ అభివృద్ధి పనులు, కొత్త ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం, గ్రామపంచాయతీ కార్యాలయ విస్తరణ ,పార్కులు ,కమ్యూనిటీ హాల్ వంటి ప్రజా అవసరాల కోసం భూమి అత్యవసరమని అన్నారు. గ్రామ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను



దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న రెవిన్యూ భూములను పరిరక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా ప్రయోజనాల కంటే వ్యక్తిగత కేటాయింపులు ప్రాధాన్యత పొందకూడదని ప్రభుత్వ భూములు గ్రామ అభివృద్ధికి మాత్రమే వినియోగించాలని అన్నారు. గ్రామంలో అందుబాటులో ఉన్న రెవిన్యూ భూముల వివరాలు భవిష్యత్తు అవసరాల అంచనా ఇప్పటికే జరిగిన కేటాయింపులపై అభ్యంతరాలను స్పష్టంగా వివరించారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సముచిత చర్యలు తీసుకోవాలని కోరారు .గ్రామ అభివృద్ధి ప్రజల అవసరాల కోసం ఉన్న భూములను కాపాడడం గ్రామపంచాయతీ సర్పంచిగా తన బాధ్యత అని ప్రభుత్వ భూములు గ్రామ ప్రజల సొత్తు అని వాటిని సమాజ ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలని అన్నారు. ఇప్పటినుండి గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను ఎలాంటి కేటాయింపులు జరుపకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు భోయిని అరవింద్, సోమల కర్ణాకర్, బండారి రవి, కోట భాగ్యలక్ష్మి విజయ్, కోట జాన్సన్, గుండబోయిన రమణా రమేష్, తరణి సుమని శ్రీహరి, కాసబోయిన కవిత రాజమోళి, షేక్ నజీర్, తదితరులు పాల్గొన్నారు




## మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం

నేరేడుచర్ల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండల తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీకాంత్, మహ్మద్ అబ్దుల్ కలీంను శాలవాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు కొణతం లచ్చిరెడ్డి, పంగ శ్రీను, గోపగాని మారయ్య, లావుడ్య శ్రీను నాయక్, బండవత్ రామారావు, నందిపాటి హిందూజా, జింకల భాస్కర్, కాలం సైదులు, కాలం నాగయ్య, కట్ట వెంకటరెడ్డి, చిలక బాబు, హరిబాబు, సైదులు, జక్కన్న, గోవిందు, సీతారాములు, భరత్, జయకృష్ణ, సుబ్బారెడ్డి, శ్రీను తదితరులు ఉన్నారు

## బాలింతలకు ఎంసీహెచ్ కిట్ల పంపిణీ

నేరేడుచర్ల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన బాలింతలకు గురువారం మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డిలు ఎంసీహెచ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. అనంతరం ముగ్గురు మహిళలకు సాధారణ ప్రసవాలు చేసిన వైద్యాధికారి పున్న నాగినినీ సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొలిశెట్టి లక్ష్మయ్య, శ్రీకాంత్, కలీం, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఈనెల 27న జరిగే నిరహార దీక్షకు సంపూర్ణ మద్ధతు

**నేరేడుచర్ల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** ఈనెల 27న హైదరాబాద్లో లోని ఇందిరా పార్క్ వద్ద బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జరిగే



నిరాహార దీక్షకు బీసీ హక్కుల సాధన సమితి తన సంపూర్ణ మద్ధతు తెలుపుతుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. గురువారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్లో బీసీలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా మహన హక్కుల సాధన కోసం, సామాజిక న్యాయం కోసం బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు నాయకత్వంలో జరగనున్న నిరహార దీక్షలో బీసీ నాయకులు హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో లో బీసీలకు ఇచ్చిన 21 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గురుమూర్తి, వెంకటరమణ, నాగమణి, పద్మావతి ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా వైకుంఠనాధుని పల్లకి సేవ మహోత్సవం....





**. రాజాపేట ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పల్లకి సేవ మహోత్సవం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా జరిగింది. శ్రీ స్వామివారిని కొలుస్తూ, భక్తి సంకీర్తనలు ఆలపిస్తూ, ఏడుకొండల స్వామివారిని స్తుతిస్తూ కార్యక్రమం భక్తజనుల మధ్య గురువారం సాగింది. రాజాపేట మండలం రేణిగుంట రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వ రోజు గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ ట్రస్టు సభ్యులు నిర్వహించారు. పల్లకి సేవతో ఆలయ పరిసరాలు స్వామివారి నామస్మరణతో మార్మోగాయి. ఆలయం చుట్టూ పరిసర ప్రాంతాల్లో పల్లకి ఊరేగిస్తూ నృత్యాలు చేస్తూ భజనలతో భక్తులు పరవశ్యం పొందారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు వట్టం రాఘవేందర్ గుప్త , కూర బద్రీనాథ్ గుప్త, సూది రెడ్డి నాగిరెడ్డి, సమ్మెట శ్రీనివాసరావు, ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం సుప్రభాత సేవతో పూజా అధికారి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఆరాధన సేవా కాలం నివేదన తీర్థ ప్రసాద గోష్టి శాంతి పాఠం చతుస్థానార్చన మూలమంత్ర మూర్తిమంత్ర హోమాలు శ్రీ లక్ష్మీ నారాయణ ఇష్టి పంచసూక్త హవనం నిత్య పూర్ణాహుతి బలిహరణ నివేదన మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చతుస్థానార్చన బలిహరణ తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం మహా పూర్ణాహుతి శ్రీ పుష్పయాగంతో ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలు పచ్చని తోరణాలు పూలమాలలతో అలంకరించారు

## ఆయిల్ ఫామ్ సాగు పై రైతులు అవగాహన సదస్సు.



**ఆలేరు, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బేతి అంజిరెడ్డి మామిడి తోటలో మామిడి తోటల యాజమాన్యంపై ,ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి మాధవి డి ఏవో వెంకటరమణారెడ్డి లు మాట్లాడుతూ. ఆయిల్ పామ్ సాగు, ఉద్యాన శాఖ తరపున అమలు చేస్తున్న పథకాలు వాటి రాయితీ వివరాలు రైతులకు తెలియజేశారు , జనగాం జిల్లా ఆయిల్ఫెడ్ డిస్టిక్ మేనేజర్ శంకర్ ఆయిల్ పామ్ సాగులో మెలకువలను ఇరిగేషన్ పద్ధతులను వివరించారు. పరిశోధన స్థానం సంగారెడ్డి నుండి శాస్త్రవేత్త హరికాంత్ మామిడి లో పూత పిందె దశలో తీసుకోవలసిన జాగ్రత్తలను నిర్వహించవలసిన చీడ పీడల యాజమాన్య పద్ధతులను ఫ్రూట్ కవర్ల వినియోగం కూడా వివరించారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారులైన స్రవంతి హెచ్ ఓ ఆత్మకూరు స్నేహిత,హెచ్ ఓ టెక్నికల్, కవిత, చౌటుప్పల్ ఏ ఓ శ్రీనివాస్, టీజీ ఆయిలఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ ను కలిసిన రాజపేట కాంగ్రెస్ నాయకులు



**రాజాపేట ఫిబ్రవరి 26 ప్రభాత వా**

రాజపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా గురువారం విధుల్లో చేరిన అనురాగ్ జయంత్ ను కలసి సత్కరించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి శేష వస్త్రం తో సత్కరించి అభినందనలు తెలిపారు. కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ ఇంజ నరేష్ తదితరులున్నారు.

## ధార్మిక సాహిత్య సంగీత సభలలో రఘునాథపురం భజన మండలి..



**రాజపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవా**

రాజపేట మండలం రఘునాథపురం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కొండపైన శ్రీ స్వామి వారి సన్నిధిలో ఏర్పాటుచేసిన ధార్మిక సాహిత్య సంగీత సభల మండపం వద్ద గురువారం రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా దేవస్థానం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ధార్మిక సాహిత్య సంగీత సభ యందు హాజరై భజన కార్యక్రమం ప్రదర్శించినందుకు గాను శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందాన్ని అభినందించి దేవస్థానం శ్రీ స్వామివారి ప్రశంసా పత్రం తో పాటు శ్రీ స్వామివారి మహా ప్రసాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర భజన మండలి సభ్యులు బీతోజు వెంకటేశం, వల్లకాటి బాబురావు, పాశి కంటి ఉపేందర్,కటకం సంతోష్, బింగి శివరాజ్ బెజగం ఆత్మలింగం కటకం హరినాథ్ బింగి పాండురంగం,గుజ్జ రామచంద్రం,భీమనపల్లి రమేష్, కటకం నాగేష్,సామల భాస్కర్, ఏంగల్ దాస్ నాగేష్ , భోగ శ్రీనివాస్,రేగొండ వెంకటేశం, ఆడెపు బాబు ,కటకం గణేష్, బిజ్జాల ఈశ్వర్ లోక మల్లేశం గొట్టిపాముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్న నూతన కలెక్టర్ అనురాగ జయంతి

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం లో గురువారం నూతన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా అనురాగ జయంతి పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్వామి అమ్మ వార్ల ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూల మాలతో స్వాగతం పలికి గర్భాలయంలోని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు హాజరు వచ్చిన మండపంలో వేద ఆశీర్వచనాన్ని నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో ఈవో భవాని శంకర్ ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర చార్యులు, ఉప ప్రధాన అర్చకులు వజ్జల లక్ష్మణాచార్యులు , ఆలయ అధికారులు సీతారామచా ర్యులు, రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**ఆలేరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

ఆలేరు పట్టణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపకులు, 8వ వార్డు బీజేపీ కౌన్సిలర్ బోట్ల సంపత్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న గిరిజన సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. బంజరాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు. గిరిజనుల సంస్కృతి సంప్రదాయంలను కాపాడిన మహానియడు, గిరిజనులను అహింస వైపు నడిపిన మహనీయుడు సేవ సత్యం సమానత్వం విలువలను బోధిస్తూ బంజరాల ఐక్యతకు సేవాలాల్ కృషిచేసారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్హెచ్బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, శివలాల్, మోతీలాల్ మహారాజ్, గుండ్లగూడెం ఉప సర్పంచ్ సాయి నాయక్, నరేష్ నాయక్, సుందర్ నాయక్, దేవేందర్ నాయక్, శ్రీరామ్ నాయక్, కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం



**ఆలేరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని సర్పంచ్ కంతి మధు అన్నారు. గురువారం ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో మహిళల కోసం నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆలేరు మండల పరిధిలోని శారజీపేట గ్రామంలో మహిళల కోసం నూతన భవన నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చెశారు . జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి మంజూరైన రూ.10 లక్షలతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. గ్రామ సర్పంచ్ కంతి మధు భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధు మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి, సమావేశాలు, శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ భవన నిర్మాణం చేపడుతు ఎమ్మెల్యే సహకారం తో అభివృద్ధి చేస్తాం అని సర్పంచ్ పేర్కొన్నారు. అనంతరం మహిళా సంఘం సభ్యులు సర్పంచ్ మధు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూడల శ్రీధర్, వార్డు సభ్యులు కంతి బాలరాజు క్రాంతి బిక్షపతి, పెండ్యాల నాగరాజు, బండ శ్రీనివాస్, చిలుకు ప్రశాంత్, పుట్టల సునీత, చిలుకు నిరోష, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుకు నాగరాజు, బండ పర్వతాలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, పుట్టల కిష్టయ్య, దూడల శ్రీను, వేణు, చంద్రశేఖర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి రైతాంగానికి సాగునిరందించాలి

**సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి**

**చౌటుప్పల్ , ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న చర్లగూడెం రిజర్వాయర్ ను త్వరిత గతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ లో ఓ శుభాకార్యానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి హాజరైన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన డిండి ప్రాజెక్టులో భాగంగా నిర్మించ తలపెట్టిన చర్లగూడెం రిజర్వాయర్ పూర్తి అయితే వేలాది ఎకరాల భూములు సస్యశ్యామలం అవుతాయని, రాచకొండ లో ఎత్తిపోతల ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా నారాయణపురం, చౌటుప్పల్ మండలాల రైతులకు అనేక గ్రామాలకు సాగునీరు అందించవచ్చని, భూగర్భ జలాలు పెరిగి దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. ఫ్లోరిన్ పీడిత ప్రాంతాలైన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగు, త్రాగు నీటిని కలగ మార్చవద్దని, ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వాలు ఏదో నామ మాత్రపు నిధులు కేటాయిస్తున్నారని, అలా కాకుండా వచ్చే బడ్జెట్ లో ప్రాజెక్టు పూర్తయ్యేందుకు సరిపడా నిధులని మంజూరు చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి జిల్లా మంత్రులు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు ప్రత్యేక చొరవ చూపాలని, ప్రాజెక్టు ల సాధన కోసం సిపిఐ పెద్ద ఎత్తున



పోరాటాలు నిర్వహించడం జరిగిందని, మళ్ళీ ప్రజా పోరాటాలకు కూడా వెనకాడబోమని ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగునీరందించే వరకు విడతల వారీగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, పొట్ట శంకరయ్య, రొండి నర్సింహా, టంగుటూరి రాములు, నర్సింహా, భాస్కర్, దాసరి మనోహర్, బోయ మంకులు తదితరులు ఉన్నారు.

## చౌటుప్పల్ వార్త



# విద్యుత్ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

**బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**



విద్యుత్ సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యమని సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం 25 కే.వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో లో వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా నిరంతర విద్యుత్ సరఫరా కోసం తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిబిరు కవితా మహేష్, వార్డు సభ్యులు దొంతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, లైన్మెన్ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దత్తత విద్యార్థి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన కలెక్టర్ హనుమంతరావు

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

సంస్థాన్ నారాయణపురం మండలంలోనీ కంకణాలగూడెం (శేరిగూడెం) గ్రామానికి చెందిన పేద విద్యార్థి భరత్ చంద్ర కుటుంబానికి కేటాయించిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికిభారత్ చంద్ర ను కలెక్టర్ హనుమంతరావు ఉన్నత చదువులు, కుటుంబ పోషణ చూసుకుంటానని దత్తత తీసుకున్నారు. అందులో భాగంగా గురువారం కలెక్టర్ హనుమంతరావు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. 10వ తరగతి చదువుతున్న సమయంలో బదిలీ అయిన కలెక్టర్ హనుమంతరావు ను గ్రామ సర్పంచ్ పాలెం వీరేష్ గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ వెల్మ శేఖర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో



ప్రమోద్ కుమార్, ఎస్సై జగన్, ఎంపీఓ నరసింహారావు, పంచాయతీ సెక్రెటరీ, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదల బతుకులను అంధకారం చేస్తున్న ప్రభుత్వం

**ఆత్మకూర్ ఎంఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**



పేదల బతుకులను అంధకారం చేస్తున్న ప్రభుత్వాన్ని బీసీ సంఘం కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్ విమర్శించారు గురువారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన నీళ్లు మన నిధులు మనకే దక్కుతాయని మన బిడ్డల చదువు కోసం అందరు బాగుపడతారని చెప్పుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన విమర్శించారు ప్రభుత్వం పథకాలను వెనక్కి పంపించి కొత్త పథకాలు పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు రాబోయే బడ్జెట్లో బడుగు బలహీన వర్గాలకు అధిక నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# దోషులను కఠినంగా శిక్షించాలి హైవేపై రాస్తారోకో

**పోలీసులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారు**

**మోత్కూర్ రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

భూ తగాదాలతో వదిన గొంతు కోసిన దొంతి అశోక్ మరియు ఇతర నిందితులను వెంటనే అరెస్టు చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ గురువారం మోత్కూరు మండలం పాలడుగు మెయిన్ రోడ్డు హైవేపై గంటకు పైగా బాధితురాలు దొంతి వెంకటమ్మ బంధువులు గ్రామస్తులు, రోడ్డుపై బైఠాయించి రాస్తారోక నిర్వహించారు. సంఘటన జరిగి 48 గంటలు కావస్తున్న నిందితులు అరెస్టు చేయకపోవడం పోలీసుల నిరక్ష్యమే కారణమని బంధువుల ఆరోపించారు. నిందితులకు పోలీసులు అండగా ఉండి లక్షల రూపాయల లంచం తీసుకొని ఇప్పటివరకు కూడా అరెస్టు చేయకుండా నిందితులకు పోలీసులు సహకరిస్తున్నారని బంధువులు గ్రామస్తులు ఆరోపించారు. మూడు నెలల క్రితమే నిందితురాలు ఇంటిపై దాడి చేసి డాక్యుమెంట్ ని ఎత్తుకుపోయిన నిందితులకు ఆరోజు శిక్షిస్తే ఇంతవరకు దారి తీసేది కాదని పలు ఆరోపించారు. పోలీసుల నిరక్ష్యం కారణంగానే పరిస్థితి ఇంతవరకు



దాపురించిందని బంధువుల ఆరోపించారు. పోలీసులకు బంధువులకు తీవ్రవాగ్వాదం జరిగింది. గంటకు పైకి జరిగిన రాస్తారోకోలో పలు వాహనాలు నిలిచిపోవడంతో తీవ్ర అంతరాయం కలిగింది. స్థానిక సర్పంచ్ అంతటి భగవంతు సిఐ వెంకటేశ్వర్లు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బంధువులు గ్రామస్తులు రాస్తారోకో ని విరమించారు.

# కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా అంజిరెడ్డి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



భువనగిరి తహసిల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తున్న అంజిరెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

# గిరిజన ఆత్మగౌరవానికి ప్రతీక ,సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

గిరిజనుల ఆధ్యాత్మిక గురువు, సమానత్వ సిద్ధాంతాల ప్రతినిధి సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రావి భద్రాద్రి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గిరిజనుల ఐక్యత, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ విశేషంగా ఆకట్టుకుంది. ఎమ్మెల్యేఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు, సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు విశేష కృషి చేశారని కొనియాడారు. గిరిజనుల విద్య, ఉపాధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం గిరిజనులకు మార్గదర్శకమని పేర్కొన్నారు.జిల్లా గిరిజన సంక్షేమ అధికారి టి. నాగిరెడ్డి రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో గిరిజన విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.గ్రంథాలయ చైర్మన్ అవైస్ రహమాన్ చిస్తీ, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమానాయక్, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖా బాబురావ్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం కార్యక్రమంలో పాల్గొని సేవాలాల్ మహారాజ్‌కు నివాళులు అర్పించారు.అదేవిధంగా భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బానోతు నర్సింహా నాయక్, గౌరవ అధ్యక్షులు బానోతు రాములు నాయక్, బుక్క రమేశ్ నాయక్, శ్రీ ముడి వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.సాంప్రదాయ వైభవంతో గిరిజనుల భారీ హాజరునియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజన ప్రజలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు కూడా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గిరిజన మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సేవాలాల్ మహారాజ్ జీవిత విశేషాలను వివరించే ప్రసంగాలు, భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## ఇంటర్ పరీక్షలో ఇరువురు విద్యార్థులు గైర్హాజరు

నేరేడుచర్ల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా ప్రాంభమైనాయి. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే వార్షిక పరీక్షలకు విద్యార్థులు సమయానికంటే ముందుగానే నేరేడుచర్ల ప్రభుత్వ, స్పంధన జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. 349 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 347 మంది విద్యార్థులు హాజరైనారు. మిగిలిన ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయా పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్ డెంట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి మాస్ కాపీయింగ్కు తావు లేవకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు త్రాగునీటితో పాటు, వైద్యం కోసం వైద్య సిబ్బందిని పరీక్షా కేంద్రాల వద్ద నియమించారు. వీరితో పాటు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షను అమలు చేశారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గెల్లి రవి కి సన్మానం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా నియమించ బడిన యువ ఆర్యవైశ్య నాయ కుడు గెల్లి రవిని పట్టణ ఆర్య వైశ్య ప్రముఖులు గురువారం శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవై శ్య సంఘ నాయకులు మాట్లా డుతూ అధికార పార్టీ పట్టణ అధ్యక్షుడిగా యువకుడైన గెల్లి రవికి పదవి ఇవ్వడం సంతోష కరమని ఆర్యవైశ్యులను పార్టీ లో ఆదరిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు, మండల ఆర్యవైశ్య అధ్యక్షులు బచ్చు రామారావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వర రావు జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ పేరూరి అశోక్ కుమార్ లు పాల్గొన్నారు

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చెన్నగాని బాలకృష్ణ గౌడ్.

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :

జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రం కార్యదర్శిగా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన చెన్నగాని బాలకృష్ణ గౌడ్ ను నియమిస్తూ గురువారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భం గా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమం అభ్యున్నతికై బలోపే తానికి కృషి చేయాలన్నారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీల ఐక్యతను పెరగాలని కోరారు. చెన్నగాని బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్య తలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ కు సహకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జిల్లా నాయకుల కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో బిసి సంక్షేమ సంఘం బలోపేతమే లక్ష్యంగా బీసీల సమస్యల పరిష్కా రానికై అలుపెరుగని కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో కుల్కచర్ల శ్రీనివాస ముదిరాజ్ తాటికొండ విక్రమ్ గౌడ్, గొడుగు మహేష్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...



## ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ

నేరేడుచర్ల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



వాహన చోదకులు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించ వచ్చని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు, గురువారం సాయంత్రంఅరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా నేరేడుచర్ల లు హుజూర్ నగర్ మిర్యాలగూడ రహదారిపై వాహనాలు తనిఖీలు నిర్వహించి వాహనదారులకు స్థానిక ప్రజలకు రోడ్డు నియమాల పట్ల అవగాహన కల్పించారు.తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.ప్రతి వాహనానికి అన్ని రకాల అనుమతి పత్రాలు కలిగి ఉండాలని లైసెన్స్ ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

## యాదవ కౌన్సిలర్లకు నాయకునికి సన్మానం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో ఎన్ని కైన కౌన్సిలర్స్ జక్కుల మల్లయ్య, కోడి జ్యోతి ఉపేందర్, మోదాల కామేశ్వరి సైదులులను మాజీ సర్పంచ్ గొట్టె రామయ్య అధ్యక్షతన యాదవ సంఘం నాయ కులు గురువారం ఘనంగా పూల మాలలు శాలువాతో సత్క రించి, అభి నందించారు. అలాగే పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియ మించబడిన శివరాం యాదవ్ ను సత్కరించారు. ఈ కార్య క్రమంలో మాజీ మున్సి పాలిటీ చైర్మన్ జక్కుల వెంక య్య, సిపిఐ నాయకులు యల్లా వుల రాములు, కోడి ఉపేందర్ మోదాల సైదులు, పిఎసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ మాజీ కౌన్సిలర్ జక్కుల వీరయ్య, జక్కుల వెంకటేశ్వర్లు పాశం రామరాజు, చక్రాల వెంకటేశ్వర్లు గొల్లగోపు నవీన్, గొట్టే ప్రశాంత్ జడ అంజి జడ శీను జక్కుల గురవయ్య బట్టు సోమయ్య జక్కుల జయరాం, నవీన్, గొట్టే వెంకటేశ్వర్లు, జక్కుల నాగరాజు వెంకట్రావు జక్కుల కొండలు గొట్టె రాజా, పేరం నర్సయ్య, యల్లావుల రమేష్, ఆవుల హరికృష్ణ జక్కుల శ్రీకాంత్, గొట్టే కిరణ్, పిల్లి రవి, చక్రాల అంజి, జక్కుల సైదులు గొల్లగోపు రాము, కొరివి వీరయ్య, జక్కుల ఉపేందర్, గోపయ్య రామకృష్ణ, తెల్లబోయిన వీరయ్య, ఆవుల చక్రి లు పాల్గొన్నారు

## నూతన కలెక్టర్ అనురాగ్ జయంతి స్వాగత పలికిన జిల్లా అదనపు కలెక్టర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** అనురాగ్ జయంతి యాదాద్రి భువనగిరి జిల్లా నూతన జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించేందుకు గురువారం కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు నూతన కలెక్టర్కు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. కలెక్టరేట్కు చేరుకున్న అనురాగ్ జయంతి ని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. నూతన కలెక్టర్ రాక



సందర్భంగా కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది ఆత్మీయ స్వాగతం పలికారు. జిల్లా పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. నూతన కలెక్టర్ నాయకత్వంలో జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన కలెక్టర్గా అనురాగ్ జయంతి బాధ్యతలు స్వీకరించడంతో జిల్లా పరిపాలనలో కొత్త ఉత్సాహం నెలకొంది.

## పసిపాప హత్యకు పాల్పడిన నేరస్తులకు కఠిన శిక్ష పడాలని కొవ్వొత్తుల ర్యాలీ

**బొమ్మలరామారం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** స్వతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్న మార్మూల గ్రామీణ ప్రాంతాలలో అగ్రకులాల పెత్తందారుల దురంకార పాశవిక చర్యలు జరుగుతూనే ఉన్నాయని తాజాగా నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో రజక కులానికి చెందిన కీర్తన కుటుంబం పై దాడి చేసిన నరరూప రాక్షసులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బొమ్మలరామారం మండలంలోని చీకటి మామిడి గ్రామంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు చీకటిమామిడి గ్రామ సర్పంచ్ తిరుమణి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కొవ్వొత్తుల ర్యాలీలోఅధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజుగౌడ్ మాట్లా డుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కులానికి చెందిన కీర్తన కుటుంబం పై దాడి చేసి రెండు నెలల పసిపాపను హత్య చేసిన పెత్తందారులు తమకున్న రాజకీయ ఆర్థిక అండదండలతో పలుకు బడితో తప్పించుకు తిరుగుతున్నారని పేదవాడికి ఒక న్యాయం అగ్రకులాలకు ఒక న్యాయం అమలు చేస్తున్న పోలీసు అధికారులు రాజకీయ నాయకులు కళ్ళు తెరిచి వెంటనే పాపను హత్య చేసి తప్పించుకు తిరుగుతున్న హంతకుల పై అత్యా నేరం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు రెండు నెలల పసిపాపను కిరాతకంగా చంపిన అగ్రకుల నేరస్తులకు శిక్ష పడేంతవరకు బీసీ ఎస్సీ ఎస్టీ సోదరులంతా ఐక్యంగా ఉండి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు నిరసన కొవ్వొత్తుల కార్యక్రమం చీకటి మామిడి గ్రామం తోనే ఆగిపోకుండా ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి జిల్లా కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా నిందితులకు కఠిన శిక్ష పడేంత వరకు నిరసనలు కొవ్వొత్తుల ర్యాలీలు ధర్నాలు రాస్తారోకులు కొనసాగాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జూపల్లి భూమయ్య వార్డ్ సభ్యులు గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు

## అక్రమ రవాణాలో పట్టుబడ్డ వాహనం వేలం

మోత్కూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త;



మోత్కూరు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ పరిధిలో స్వాధీనం చేసిన కారును అధికారులు గురువారం వేలం వేశారు. ఎస్సై రవిచంద్ర రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు గ్రామానికి చెందిన గణేష్ అనే వ్యక్తి ఆరు నెలల క్రితం హైదరాబాద్ నుండి మోత్కూరు మీదుగా సుమారు 7.50 క్వింటాళ్ల నల్ల బెల్లాన్ని అక్రమంగా తరలిస్తున్న సమయంలో ఎక్సైజ్ పోలీసులు కారును పట్టుకున్నారు. ఈ కేసులో స్వాధీనం చేసిన కారును జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి సమక్షంలో వేలం పాట ద్వారా విక్రయించారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు గ్రామానికి చెందిన గుగులోతు లింగన్న రూ.43,000 అత్యధిక వేలం పాట పాడారు. వాహనంపై వర్తించే జీఎస్టీతో కలిపి మొత్తం రూ.50,740 చెల్లించి వాహనాన్ని సొంతం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలి

### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త పట్టణ అభివృద్దే ప్రధాన ఏజెండాగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి మున్సిపాలిటీ నూతన కార్యవర్గం పదవి బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుంభం అనే అనిల్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటూ పట్టణ అభివృద్దే ప్రథమ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుంభం కీర్తి రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేశ్ చిస్తి, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ కమిషనర్ రామలింగం, తదితరులు పాల్గొన్నారు.



# గరుడ వాహనంపై విష్ణుమూర్తిగా స్వామి తిరువీధులలో విహారం

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామి అమ్మవాలను విష్ణుమూర్తి అలంకారంగా అలంకరించి గరుడవాహనంపై అదే స్థింపజేసి ఆలయ తిరువీధులలో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవాలను ఉదయం ఆలయ అర్చకులు వేద పండితులు రుత్వికులు చదివిన పంచ సూక్తులు పంచ ఉపనిషత్తులతో స్వామి అమ్మ వాళ్లకు అభిషేకం భావించి పట్టు వస్త్రాలను ధరింప జేసిన అనంతరం స్వామి అమ్మవాళ్లను వివిధ రకాల పుష్పమాలికలతో శోభాయ మానంగా అలంకారం చేశారు. అనంతరం స్వామి అమ్మవాళ్ళు అలంకార సేవకు ఆలయ ప్రధాన అర్చకులు కాండూరు







వెంకటాచార్యులు హారతినిచ్చి స్వామి అమ్మవాళ్ళ తిరువీధు లలో భాజా భజంత్రీలతో మంగళ వాయిద్యాలతో సుమారు రెండు గంటలపాటు ఊరేగింపును నిర్వహించారు అనంతరం స్వామి అమ్మ వాళ్ళ అలంకార సేవను కళ్యాణ మండపంలో అధిష్టింపజేసి ఉపనిషత్తుల పారాయణం చేసి అనంతరం సేవను ఆలయంలోనికి తీసుకొని వెళ్లి భక్తులకు తీర్థ ప్రసాదాలను వినియోగం చేశారు అలంకార సేవలు భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహమూర్తి ఈవో భవాని శంకర్ ప్రధాన అర్చకులు కాండూర్ వెంకటాచార్యులు, డిఇఓ దుర్భల భాస్కర్ శర్మ సురేంద్ర ఆచార్యులు మాధవా చార్యులు శ్రీధరాచార్యులు నరేష్ కుమార్ ఆచార్యులు శ్రీనాథ ఆచార్యులు ఆలయ అధికారులు సీతారామాచా ర్యులు గజల్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రంలో విద్యార్థినులే ఆధిక్యం

**మోత్కూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త;**



మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రం లో ఈసారి విద్యార్థినులు అధిక సంఖ్యలో పరీక్షలు రాస్తున్నారు. ఇక్కడ మొత్తం 1002 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, అందులో ఏకంగా 687 మంది విద్యార్థినులే ఉండటం విశేషం. మూడు మండలాల పరిధిలోని కస్తూర్బా (కేజీబీవీ), మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు చెందిన బాలికలకు ఈ కేంద్రాన్ని కేటాయించడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థినులు ఇక్కడ జరుగుతున్న పరీక్షలకు హాజరవుతున్నారు.మండలాల వారీగా వివరాలను పరిశీలిస్తే.. గుండాల మండలం కేజీబీవీ నుంచి 24 మంది, గుండాల మోడల్ స్కూల్ నుంచి 174 మంది, మోత్కూర్ కేజీబీవీ నుంచి 108 మంది, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి 117 మంది, అడ్డగూడూరు మండలం కంచరపల్లి కేజీబీవీ నుంచి 110 మంది, అడ్డగూడూరు టీఎస్ రెసిడెన్షియల్ స్కూల్ నుంచి 154 మంది విద్యార్థులు ఈ కేంద్రంలో పరీక్షలు రాస్తున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ విద్యాసంస్థలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులను ఉన్నత చదువుల దిశగా ప్రోత్సహించడంలో సఫలీకృతమవుతున్నాయని ఈ లెక్కలు నిరూపిస్తున్నాయి.ప్రతిరోజూ ఉదయం పరీక్షలు ప్రారంభానికి ముందే వివిధ మండలాల నుంచి ప్రత్యేక వాహనాల్లో విద్యార్థినులు బృందాలుగా మోత్కూర్ పరీక్షా కేంద్రానికి చేరుకుంటున్నారు. దీంతో కళాశాల ప్రాంగణం విద్యార్థినుల రద్దీతో కోలాహలంగా మారుతోంది. దూర ప్రాంతాల నుంచి వస్తున్నప్పటికీ వారి ముఖాల్లో అలసట కంటే లక్ష్యసాధన పట్ల ఆత్మవిశ్వాసమే ఎక్కువగా కనిపిస్తోంది. ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే పట్టుదలతో పరీక్షలకు హాజరవుతున్న వీరి ఉత్సాహాన్ని చూసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినుల సంఖ్య అధికంగా ఉన్న నేపథ్యంలో పరీక్షా కేంద్రం వద్ద అధికారులు భద్రతా చర్యలను చేపట్టారు. శాంతిభద్రతల కోసం మహిళా పోలీసులను ప్రత్యేకంగా నియమించి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వాహకులు తాగునీరు, అవసరమైన ప్రాథమిక సదుపాయాలను కల్పించారు. పరీక్షలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశారు. తమకు ప్రభుత్వం కల్పించిన రవాణా సౌకర్యాలు, పరీక్షా కేంద్రంలోని వసతులు సంతృప్తికరంగా ఉన్నాయని, మంచి మార్కులు సాధించడమే తమ లక్ష్యమని విద్యార్థినులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మొత్తం 1002 మందిలో 687 మంది విద్యార్థినులే ఉండటంతో, ఈ ఏడాది మోత్కూర్ పరీక్షా కేంద్రం మహిళా విద్యాభివృద్ధికి ప్రతిబింబంగా నిలుస్తోంది.

# ఆవాస గ్రామాల ఆవేదన

.విలీనమే తప్ప అభివృద్ధి ఎక్క

మోత్కూర్ మున్సిపాలిటీలో చేరినా మారని దుస్థితి.

రహదారులు, కల్వర్టులు లేక ప్రజల కష్టాలు

.జటంగిబావికి వెళ్లాలంటే ఎనిమిది కిలోమీటర్ల చుట్టూ తిరగాల్సిందే

కొత్త పాలకవర్గంపై ఆశల పర్వం

**మోత్కూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

;పట్టణ స్థాయి వసతులు అందుతాయనే ఆశతో మోత్కూర్ మున్సిపాలిటీలో విలీనం చేసిన బుజిలాపురం, కొండగడప, జటంగిబావి గ్రామాల ప్రజలు ఇప్పటికీ కనీస మౌలిక వసతుల కోసం ఎదురు చూస్తున్నారు. మున్సిపాలిటీలో విలీనం జరిగి సంవత్సరాలు గడిచినా రహదారులు, మురుగు కాలువలు, కల్వర్టులు, రవాణా సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొండగడప గ్రామంలో సరైన మురుగు కాలువలు లేక వర్షాకాలంలో గ్రామ వీధులు మురుగునీరు, వరద నీటితో నిండిపోతున్నాయి. బుజిలాపురం గ్రామంలో కూడా అభివృద్ధి పనులు కనిపించకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.బుజిలాపురం నుండి కొండగడప కు వెళ్లే మార్గం ప్రజలకు మెటల్ రోడ్ గా మార్చాలని, సీసీ రోడ్లు వేయాలని కోరుతున్నారు. గ్రామానికి వెళ్లే రహదారి కూడా దెబ్బతినడంతో ప్రజలు నిత్యావసరాల కోసం పట్టణానికి వెళ్లడంలో ఇబ్బందులు పడుతున్నారు.

**జటంగిబావి గ్రామానికి రహదారి లేక ఆందోళన**

.కొండగడపకు ఆవాస గ్రామమైన జటంగిబావి ఇప్పటికీ మట్టి రహదారిపైనే ఆధారపడుతోంది. గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న కాలువపై కల్వర్టులు లేకపోవడంతో వర్షాకాలంలో గ్రామానికి చేరుకోవడం అసాధ్యంగా



మారుతోంది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా గ్రామానికి చేరుకోలేని పరిస్థితి నెలకొనడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోత్కూర్ చేరుకోవాలంటే ఎనిమిది కిలోమీటర్లు అదనంగా తిరగాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు.

**విలీన గ్రామాలకు పట్టణ హోదా...**

వసతులు మాత్రం లేవు.మున్సిపాలిటీలో విలీనం చేసిన గ్రామాలకు సీసీ రహదారులు, మురుగు కాలువలు, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు వంటి వసతులు కల్పించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదు. గత పాలకవర్గం నిర్లక్ష్యమే సమస్యలకు కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**కొత్త పాలకవర్గంపై ప్రజల ఆశలు.**

ఇటీవల బాధ్యతలు చేపట్టిన కొత్త పాలకవర్గం విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. రహదారులు, కల్వర్టులు, మురుగు కాలువలు, తాగునీటి సౌకర్యాలు కల్పించి పట్టణ స్థాయి వసతులు అందించాలని డిమాండ్ చేస్తున్నారు.విలీన గ్రామాలకు అభివృద్ధి కల్పించినప్పుడే మున్సిపాలిటీ ఏర్పాటుకు నిజమైన అర్థం ఉంటుందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# నార్కట్‌పల్లి చౌరస్తాలో ఘోర ప్రమాదం

ప్రాణాపాయ స్థితిలో యువకుడు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26**

ప్రతి రోడ్డు ప్రమాదం భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలను నివారించడానికి పాఠం అని తెలిసినా,ఎవరు దానిపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీమళ్లీ ప్రమాదాలు చోటు చేసుకోవడం,అమాయకులు ప్రాణాపాయంలో పడటం పరిపాటిగా మారింది.నార్కట్‌పల్లి పట్టణంలోని చౌరస్తా ప్రాంతం, మూలమలుపు రోడ్డు ఎత్తు మరియు ఇరుపక్కల షాపుల షెడ్లు, రోడ్డుకి ఎదురుగా పండ్ల బండ్ల కారణంగా ప్రమాదాలకు నెలవుగా మారింది. కొద్ది రోజుల క్రితమే జరిగినటువంటి రోడ్డు ప్రమాదాన్ని ఇంకా అందరూ మరువకముందే గురువారం రాత్రి సుమారు 9.30 గంటలకు, నల్లగొండ నుంచి వస్తున్న లారీ వేగంగా వేగంగా ఉండడంతో మూలమలుపు ఎత్తుగా ఉండి అదుపు చేసుకోలేక ఎదురుగా ఉన్న పండ్ల బండిలు పైకి ,రోడ్డుకి ఎదురుగా ఉన్న షాపులలోకి దూసుకెళ్లింది. పండ్ల బండి ముందు ఉన్న మేడి కృష్ణ అనే యువకుడు ప్రమాదం కారణంగా గాయపడి, ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి తరలించబడ్డాడు. అధికారులు వెంటనే రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చౌరస్తా ఎత్తు, మలుపు, ఇరుపక్కల షెడ్లు, రోడ్లపై పండ్ల బండ్లు ఇతర చిరు వ్యాపారులు, అక్కడే రిక్షాలు ఆటోలు నిలిపి ఉండడం కారణంగా ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా గ్రామ పాలకవర్గం అధికారులు తక్షణ చర్యలు చేపట్టి భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు సంభవించకుండా చూడాలని కోరుతున్నారు. వారి నిర్లక్ష్యం కారణంగా మరో ప్రాణం పోకుండా చూడాలని కోరుతున్నారు. ఇటువంటి ప్రమాదాలు మళ్లీ సంభవిస్తే ఆందోళనలు చేపట్టవలసి వస్తుందని ఇతర పార్టీల నాయకులు అన్నారు.



# డబ్బులు గెలిచాయి.కాంగ్రెస్ అభ్యర్థులు గెలవలేదు.

**ఆలేరు, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త):**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవలేదని, డబ్బులు గెలిచాయని మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ గెలుపొందిన కౌన్సిలర్లు మొదటి వార్డు పాకాల మోనిక హరీష్, మూడవ వార్డు యాట శివ, నాలుగవ వార్డు బీజాని కళ్యాణి మధు లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ఏర్పడిన బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల మద్దతుతో ముందుకు సాగుతోందన్నారు. ఒక జనరల్ రిజర్వేషన్ స్థానాన్ని ఎస్సీకి కేటాయించి, యువత ఐక్యమత్యంతో పనిచేసి గెలుపొందడం ఆనందకరమని తెలిపారు. మొదటి



వార్డులో బీఆర్ఎస్ యువజన విభాగం ఆదర్శంగా నిలిచిందని, ఇతర వార్డులు కూడా అదే విధంగా అభివృద్ధి దిశగా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఒక్కో కౌన్సిలర్‌కు రూ.15 లక్షలు ఇచ్చి ఓట్లను కొనుగోలు చేశారని ఆరోపించారు. డబ్బులు ఉన్నవారే రాజకీయాలు చేయాలన్న భావన సిగ్గుచేటని, పట్టణ ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ డబ్బుల కోసం రాజకీయాలు చేయలేదని, వార్డు స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయంతో పనిచేసి గెలుపొందామని అన్నారు. కొన్ని చోట్ల స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినా, ప్రజల మద్దతు తమకే ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలి.

**చండూరు,ఫిబ్రవరి26,ప్రభాతవార్త**

నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో గుడిలోకి ప్రవేశిస్తున్న రజక సామాజిక వర్గానికి చెందిన కీర్తన కుటుంబం పై దాడి చేసి,రెండు నెలల పాపను హత్య చేసిన గ్రామ పెత్తందారులపై చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరుతూ గురువారం చిన్నారిమృతికి నిరసనగా చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన తెలియజేశారు.పలువురు మాట్లాడుతూ మల్లన్న స్వామి దర్శనానికి వచ్చిన దంపతులపై దాడి చేసి రెండు నెలల పసికందు మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షి ంచాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం



అందించాలన్నారు.ఏ పాపం తెలియని పసి గుడ్డుపై అగ్రకుల అహంకారంతో దాడి చేయడం అత్యంత దారుణమని నాగర్ కర్నూల్ డి.ఎస్.పి,సీఐ,ఎస్సై హంతకులకు రక్షణ కల్పిస్తూ, బాధితులపైనే అక్రమ కేసులు పెట్టారని,హంత కులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న డి.ఎస్.పి సీఐ,ఎస్సైలను వెంటనే సస్పెండ్ చేసి,బాధితు లకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ,చండూర్ మండల చాకలి ఐలమ్మ రజక సంఘం నాయకులు నాగిళ్ళ శంకర్,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నారపాక శంకర్,రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, సిపిఎం నాయకులు బల్లెం స్వామి, నారపాక యాదయ్య, బండమీది ఎల్లయ్య, బురుకల సైదులు మాధగోని యాదయ్య, బండమీది వేణు,రావుల శ్రీను,శ్రీహరి, వెంకన్న,బిక్షమయ్య ,సత్తయ్య, కృష్ణయ్య,రజక సంఘం నాయకులు రావుల మల్లయ్య, నాగిళ్ళ లక్ష్మయ్య, యాదయ్య, అంజయ్య, దశరథ, రవి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగులమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

### 3నుండి 7వ తేదీ వరకు అంగరంగా వైభవంగా జరగనుంది.

### బాడిశా రామకృష్ణ స్వామీజీ.

**మంగపేట, ఫిబ్రవరి 26ప్రభాతవార్త.** మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామ పరిధిలో వెలసిన గిరిజన దేవత మూర్తి శ్రీ నాగులమ్మ మహా జాతర పోస్టర్‌ను గురువారం శ్రీనాగులమ్మ ఆలయంలో ఆలయ మేనేజింగ్ ట్రస్ట్ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజి వడ్డేలు పూజరులు గిరిజన సంప్రదాయబద్ధంగా పోస్టర్ ను ఆవిష్కరించారు. శ్రీ నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి రామకృష్ణ స్వామిజి మాట్లాడుతు ఈ మహా జాతర మార్చి 3 నుంచి 7 వరకు అంగరంగ వైభవంగా జరుగుతుందని మర్చి 3న మండే మెలుగు,4 న యెర్రె ట్ట ల గుట్ట నుండి సడాలమ్మ గండోర్రె గుట్ట నుండి నాగులమ్మ తల్లి రాక అనంతరం గోదావరి పుణ్య స్నానాలు 5న పాలమాకు ఒర్రె నుండి కంకవణం (వనదేవత) రాజుపేటలో ఎదుర్కొలు,రాత్రి 11:35 శ్రీ నాగులమ్మ తల్లి పగిడిద్ద రాజుల కళ్యాణం తెల్ల వారు జామున 3.30 లోక కళ్యాణం కొరకు అగ్ని గుండంలో నడవడం, 6 న అమ్మ వారికి మొక్కలు చెల్లించుంట, 7న అమ్మ వార్లు తిరిగి వన ప్రవేశం ఉంటుం దని ఆలయ ప్రధాన పూజారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెలు సోడి సత్యం, కుర్సం



పుల్లయ్య,మడకం రమేష్, పూజారులు బాడిశా నాగ రమేష్, బాడిశా నవీన్, కొమరం ధనలక్ష్మి,సోడి శీను,ఈసం సమ్మక్క, కట్టం సమ్మక్క,కుర్సం వీరమ్మ,కుర్సం పుల్లయ్య,లక్ష్మి,సోడి శివ నాగేశ్వరి, మడకం సుప్రజ, కుర్సం సౌందర్య,మడకం సంధ్య,చోళం కళ్యాణి, కొర్స సవిత,మడకం నాగమణి చౌలం శాంత గ్రామస్తులు కుర్సం విష్ణుమూర్తి, చౌలం వెంక టేశ్వర్లు, చౌలం కృష్ణమూర్తి, కొమరం మాధవరావు, బాడిశ శ్రావణ కుమార్, కొర్స వెంకటేశ్వర్లు కారం రాజేష్, ఆలం శీను, గట్టుపల్లి అర్జున్, కొమరం రవికుమార్, చౌలం సాయి బాబు, మడకం రాజేశ్వరరావు, ఇందారపు రమేష్, మునిగల నరేశ్, మునిగల మహేష్,నిట్ట శ్యామ్ ప్రసాద్, పాల్గొన్నారు.

# రాజుపేట శ్రీనాగులమ్మ జాతరకు రావాలని ఆహ్వానించిన బాడిశ నగరమేష్..

**మంగపేట ఫిబ్రవరి26, ప్రభాతవార్త.**

మంగపేట మండలం లోని రాజుపేట గ్రామంలో జరిగే శ్రీ నాగులమ్మ జాతరకు రావాలని బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు, ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత దంపతులకు శ్రీ నాగులమ్మ జాతర ఆహ్వాన పత్రిక ను గురువారం ఇచ్చి జాతర కు ఆహ్వానించిన శ్రీ రామ కృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్. ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట (లక్ష్మినర్సాపురం ) గ్రామం లో ఈ నెల మర్చి 3వ తేదీ నుండి 7వరకు అత్యంత వైభవంగా జరిగే జ శ్రీనాగులమ్మ జాతర కు రావలసిందిగా లక్ష్మణ్ బాబుకి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు కాకుల మర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ మండల మాజీ పిఏసీఎస్ వైస్ చైర్మన్ కడబోయిన నరేందర్, చిట్టిమల్ల సమ్మయ్య, సిద్ధం శెట్టి లక్ష్మణు రావు, యలవర్తి శ్రీనివాస్ కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కని శ్రీనివాస్ పూజారి శ్రీను, నరేందర్, రమేష్, మహేష్ పాల్గొన్నారు



## నూతన మహిళ సమైక్య భవనానికి శంకుస్థాపన

**తుర్కపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాత వా ర్త**



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో నూతన మహిళా సమైక్య భవన నిర్మాణాన్ని సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ ఉదయ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు రావుల శ్రీనివాస్, కార్యదర్శి ధార మహేందర్, వర్కింగ్ ఇన్స్పెక్టర్ నవీన్ ,వార్డు సభ్యులు మహేష్, నాగరాజు, అనిల్, గుంటి నాగరాజు ,గ్రామస్తులు ఉపేందర్, చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు

## చెక్కుల పంపిణీ

**నడిగూడెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**



అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బ్యాంకులు కల్పిస్తున్న ఇన్సూరెన్స్ లను సద్వినియోగం చేసుకవాలని సూర్యాపేట జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగ ప్రసాద్ అన్నారు.గురువారం నడిగూడెం మండ్నల వేణుగోపాలపురం గ్రామంలో 2 కుటుంబాలకు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన ద్వారా మంజూరైన 2లక్షల రూపాయల విలువైన 2 చెక్కులను నామినీలకు అందజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వేల్పుల సోమయ్య, నడిగూడెం మేనేజర్ ముత్తినేని అనూష,ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేందర్, వివో ఏ లు,ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నడిగూడెం కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ, ఉదయ్,కోటేశ్వరరావు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొట్టిన బస్సు.... పలువురు కూలీలకు గాయాలు..

**.... కోదాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

కళాశాల బస్సు ఆటోను ఢీ కొట్టిన సంఘటనలో పలువురు కూలీలకు గాయాలైన సంఘటన మండల పరిధిలోని గణపవరం స్టేజి వద్ద గురువారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామానికి చెందిన కూలీలు చింతలపాలెం కు మిరపకాయ ఎరివేత కోసం వెళుతుండగా మార్గమధ్యంలో గణపవరం స్టేజి వద్ద అనురాగ్ కళాశాలకు చెందిన బస్సు ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు కూలీలకు గాయాలైనట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ మంద రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు.

## పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**తల్లాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

బంగారు తల్లి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపిడిఓ శ్రీధర్ రాజు కోరారు. గురువారం మండల పరిధిలోని కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై బంగారు తల్లి ఫౌండేషన్‌తో పాటు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో మోటివేటర్ సురేంద్ర భవిష్యత్తులో విద్యార్థులు ఎంచుకునే కెరియర్‌పై పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడం ద్వారా గుర్తింపు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఏసి హెచ్ఎం. టి.పుల్లయ్య, కోటేశ్వరరావు, రామాచారి, ఇంద్రాణి, లీలావతి, నాగేశ్వరరావు, సిఆర్‌పి రామకృష్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.